నిరు[illegible]కు స్వయం ఉపాధి
[illegible] ద్వారా ఉచిత శిక్షణ
[illegible] టైలరింగ్ [illegible]
అర్హత: 7th PASS, 8, 9, SSC, MATRIC, H.S.C, PUC, SSLC, INTER, DEGREE, ITI PASS లేదా FAIL స్త్రీ పురుషులు అర్హులు
V.T.A.T. COLLEGE (Regd. By Govt. of A.P.) Phone: 512 POST BOX No. 30 CHILAKALURIPET - 522 616

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు సోమవారం 7-11-88 సంపుటం: 75 సంచిక: 218 పుటలు: 8 వెల: రు. 1.10 పైసలు

భగవంతునికి, భక్తునికి, అనుసంధానమైనది!
అంబికా దర్బార్ బత్తి
AMBICA DURBAR BATTI
M.F.R.S. అంబికా కెమికల్ ప్రొడక్ట్స్
మహబూబ్‌పేట * ఏలూరు - (A.P.)

రాష్ట్రీ సమస్యలపై ప్రధాని సచివాలయంలో ప్రత్యేక విభాగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబర్ 6:

రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి కృషి చేసేందుకు ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ తరపున కేంద్ర మంత్రులు పదిమందిలో కూడిన ఒకసమన్వయసంఘాన్ని ఏర్పాటు చేస్తాడు. ఆంధ్రప్రదేశ్ వ్యవహారాలను పరిశీలించేందుకు ప్రధాన మంత్రి సచివాలయంలో ప్రత్యేకంగా ఒక "సెల్"ను కూడా ఏర్పాటు చేస్తారు.

ఏ.ఐ.సి.సి. సభల్లో పాల్గొని అదివారంనాడు ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన అనంతరం ఏ.ఐ.సి.సి. అధ్యక్షుడు శ్రీ ఎన్. జనార్దన రెడ్డి, విలేకరులకు ఈ సంగతి తెలిపారు. సమన్వయ సంఘం గురించి తమలో చర్చించారని ఆయన చెప్పాడు. ఏ.ఐ.సి.సి. పునర్వ్యవస్థీకరణ గురించి అడిగితే ఎప్పటనేది తాము చెప్పబోయేది జరిగినప్పుడే మీకు తెలుసుకుంటారు అని ఆయన అన్నారు.

ఏ.ఐ.సి.సి కి సారథ్య సలహాన్ని ఏర్పాటు చేస్తున్నారని కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తల్లో నిజం లేదని ఆయన స్పష్టంచేశాడు. ఎ. ఐ. సి. సి. సభలు చాలా బాగా జరిగాయని శ్రీ జనార్దన రెడ్డి తెలిపాడు. ఎన్నికల వంస్కరణలపైన మహిళలపైన తమోదించిన తీర్మానాలని ఆయన చెప్పాడు.

ఢిల్లీలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీతో జరిపిన చర్చల వివరాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించాడు. అయితే అన్ని రాష్ట్రాల ఏ.ఐ.సి.సి. అధ్యక్షులతోనూ ప్రధాని సంప్రదింపులు జరిపారని ఆయన తెలిపాడు.

ఎక్కడివి ఈ ప్రతిపక్షాలు

ప్రతి పనులు, ప్రత్యేకించి తెలుగు దేశం పథకాలను కాంగ్రెస్ (ఐ) కాపీ కొడుతున్నదని వచ్చిన విమర్శ గురించి ప్రస్తావిస్తే, ఎక్కడివి ప్రతిపనులు, ఎప్పుడొచ్చాయి అని శ్రీజనార్దనరెడ్డి ప్రశ్నించాడు.

మధ్యాహ్నం భోజన పథకాన్ని, 1-85 పైసలకిలోబియం పథకాన్ని, జనతా వస్త్రాలను సబ్సిడీ ఇవ్వడాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఆసంగతి మీ అందరికీ తెలుసు కదా అని ఆయన అన్నాడు. అదే విధంగా ఇంటికో ఉద్యోగం పథకం ప్రారంభించింది కూడా కాంగ్రెస్ పార్టీయేనని ఆయన చెప్పాడు. అయితే ప్రచార కళను బాగా ఒంటబట్టించుకున్నందు వల్ల ఆ పథకాలన్నీ తనవేనని శ్రీ రామారావు చెప్పుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించాడు.

12వతేదీ కిసాన్ ర్యాలీ

ఈనెల పన్నెండవ తేదీ పి.సి.సి తరపున పాలకొల్లులో కిసాన్ ర్యాలీ జరుగుతుందని ఆయన తెలిపాడు.

ఇందులో తాము మహారాష్ట్ర ముఖ్యమంత్రి శరద్‌పవార్, కాశ్మీర్‌ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్‌అబ్దుల్లా, కేంద్ర ఉపరితల రవాణాశాఖమంత్రి శ్రీ రాజేశ్ పైలట్, కాంగ్రెస్(ఐ) పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి మీరాకుమారిపాల్గొంటారని ఆయన చెప్పాడు. 10వ తేదీన తిరుపతికూడా తాము సందర్శించనున్నట్లు వెల్లడించాడు.

అన్నిసార్లు చెప్పటంనాకే సిగ్గుగావుంది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 6:

కర్ణాటక పరిషత్ అధ్యక్ష పదవికి శ్రీ చంద్రబాబు నియామకం చెల్లదని హైకోర్టు తీర్పు ఇచ్చిన దృష్ట్యా రాజీనామా ఇవ్వవలసిన నైతిక బాధ్యత ముఖ్యమంత్రి శ్రీ రామారావుపై ఉందని వి.సి.సి, అధ్యక్షుడు శ్రీ ఎన్. జనార్దన రెడ్డి అన్నాడు.

ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ విధంగా చెప్పాడు. తీర్పుపై వ్యాఖ్యానించాలని కోరగా పదేపదే రాజీనామా అడగడానికి నాకు సిగ్గుగా ఉంది. అయితే కోర్టు ఎప్పుడు ఇటువంటి తీర్పు ఇచ్చినా రాజీనామా చేయవలసిన నైతిక బాధ్యత సంబంధించిన వ్యక్తిపై ఉంటుంది అని ఆయన అన్నాడు. కేంద్రహోంమంత్రి శ్రీ భూటాసింగ్ ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యానాలపై తెలుగుదేశం సంస్థలు చేసిన విమర్శను గురించి ప్రస్తావిస్తే, వాటికి తాము జవాబు చెప్పబోమని ఆయన చెప్పాడు. సచివాలయం వద్ద ముఖ్యమంత్రి చేసిన ధర్నా గురించి ప్రస్తావిస్తూ ఆయన ప్రవర్తన ముఖ్యమంత్రి తగినట్లుగా లేదని ఆయన విమర్శించాడు.

రాయలసీమవారిని ఎప్పుడు ఎక్కడ కలుస్తాను అనేది తెలపగలమని ముఖ్యమంత్రి స్వయంగా లేఖలో వేర్రాస్తారని సచివాలయంలోకి వెళ్ళకుండా ఆయనను అడ్డగించారని చెప్పడం హర్తిగాతప్పని అని అన్నాడు. అధే నిజమైతే సాయంత్రానికి తెలుగుదేశం కార్యకర్తలందరిని తీసుకొని లోపలికి వెళ్లాలేకపోయారని ప్రశ్నించాడు. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో ఒక సిద్ధాంతంలో పోరాడుతుంటే, ఒక సినిమా కథలో జిమ్మిక్కులతో పోరాడుతున్నదని ఆయన అన్నాడు.

శ్రీ వి.పి. సింగ్ అస్తులు ప్రకటించిన రాష్ట్రీయ ఇతర జాతీయ ప్రముఖ నాయకులు కూడా అస్తులు ప్రకటించాలని కోరుతారా అని అడగగా" నేనేమి కోరను అదిహర్తిగా వారి వ్యవహారమని" చెప్పాడు. మంత్రిగాఉన్నప్పుడు తన అస్తుల వివరాలు మాత్రం సీల్డ్ కవర్‌లో పెట్టి సాధారణ పరిపాలన శాఖకు అందజేసినట్లు ఆయన తెలిపాడు.

ఒక ప్రశ్నకు సమాధానంగా మాజీ కాంగ్రెస్ వాదులందరు తిరిగి కాంగ్రెస్‌లో చేరాలని నాయు చేసిన విజ్ఞప్తికి మంచి స్పందన వస్తున్నదని, శ్రీ నాదెండ్ల భాస్కరరావు కూడా పార్టీలో చేరితే అయనను ఆహ్వానిస్తానని అయన తెలిపాడు.

రేపు మధ్యాహ్నం మూడు నాలుగు గంటల మధ్య నాంపల్లిలోని పి. సి. సి. వద్దనే కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పాడు. జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా ఈనెల 14వ తేదీన హైదరాబాద్, విశాఖపట్టణంలలోగోష్టుల నిర్వహిస్తామని తెలిపాడు.

రాష్ట్రంలో ఉపఎన్నికలకు తేదీ ప్రకటిస్తే అభ్యర్థులను నిలబెడుతామని ఎవరి పెద్దమనుష్యుడైనా అడిగితే అభ్యర్థులను నిలబెడుతామని అయన అన్నాడు.

రాష్ట్రంలో ఉపఎన్నికలకు తేదీ ప్రకటిస్తే అభ్యర్థులను నిలబెడుతామని ఎవరి పెద్దమనుష్యుడైనా అడిగితే అభ్యర్థులను నిలబెడుతామని అయన అన్నాడు.

పత్తిపాడులో పార్టీ పోటీపెట్టనందులోగడ సి.సి.సి అధ్యక్షుడు ప్రకటించారని గుర్తుచేయగా అయన ఆవిధంగా అయన చెప్పుంటే అస్తులు జరుగుతుందని అయితే ఏ విషయం అయనను అడగి తెలుసుకుంటామని చెప్పాడు.

60లక్షలుబిర్ఫయ్యే జి.వో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 6:

ఒకవైపు పొదుపు పొదుపంటూ రాష్ట్రప్రభుత్వం కేకలు పెడుతుంటే వ్యవసాయశాఖామాత్రం ఖజానాకు సుమారు అరవైలక్షల పైచిలుకు నష్టం చేసే సామూహిక ట్రాన్స్‌ఫర్ల వ్యవహారానికి సంబంధించిన ఒక సర్క్యులర్‌ద్వారా భారీఎత్తున దరఖాస్తులను ఆహ్వానించింది.

కొన్నేళ్ళుగా స్వస్థలాలలో పాతుకొని పోయివున్న వ్యవసాయశాఖ అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయాల్సిన అవసరికత ఎంతయినా వుందని కాబోలు హఠాత్తుగా ఆ శాఖకు జ్ఞానోదయమయింది కాబోలు. అంతవరకయితే ఇబ్బంది ఏ మాత్రంలేదు కానీ, "అలాటి ట్రాన్స్‌ఫర్లకు కావాలని కోరుతున్న ట్రాన్స్‌ఫర్లకు, ట్రాన్స్‌ఫర్ ట్రావెల్ అలవెన్స్‌క్రింద ఇవ్వాల్సిన మొత్తాలు 60.70లక్షలదాకా వుంటుందని అధికారులు పేర్కొన్నారు.

"ఏ వ్యవసాయశాఖ అధికారి సొంతజిల్లాలో వుండరాదు. మూడేళ్ళకు మించి వారేచోట వుండరూడదు. అయితే సొంతజిల్లాలో వున్నవారికి విధ్యార్థుల విద్యారంగ గురైనవారికి మూడేళ్ళలోపునే బదిలీచేయవచ్చు. ఆరోపణలున్న ప్రాంతాలకు అయా అధికారులను బదిలీ చేయరాదు" అనే విధ యాలు ఈ సర్క్యులర్‌లో పేర్కొనటం జరిగింది.

వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న సుమారు 2500 అధికారులలో పైన పేర్కొన్న అంశాలమేరకు ట్రాన్స్‌ఫర్లకు గురికాక తప్పని వారి సంఖ్య రమారమి రెండువేలదాకా వుంటుందని ఒక ఉన్నతాధికారి ఈ ప్రతినిధితో చెప్పాడు. అధికారులను బదిలీ చేసినప్పుడు కిలోమీటర్‌కు రు. 2.50 చొప్పున వాక్సాక్రికి ఏడురెట్లు అంటే రు. 14ఇవ్వాల్సి వుంటది. ఏ బదిలీతయినా వందకిలోమీటర్లకు లోపు దని ఒక అంచనా.

స్థలానికి వుండటం చాలా అరుదు. కనీసం రు. 14పంచుచొప్పున ఒక్కొక్కరికి ట్రాన్స్‌ఫర్ అలవెన్స్ ఇవ్వాల్సి వుంటది.

సొంత అభ్యర్థనమీద బదిలీఅయిన వారికు ఈ అలవెన్సు ఇవ్వటానికి వీల్లేదు. బదిలీచేసినప్పుడు లభించే ఏడురోజుల చేతనంలోకూడిన ప్రత్యేక సెలవు సౌకర్యంకూడ ఇలాటి బదిలీలకు వర్తించవు.

కానీ ఈ జాక్ సర్క్యులర్ ప్రకారం ఇష్టపూర్వకమైన చోటికి బదిలీ జేసినమాత్ర ఈ సౌకర్యాలు లభిస్తాయి. సెలవు, అలవెన్సులను అంతెలాలో లెక్కిస్తే, కనీసం రు. 60.70లక్షల అదనపుభారం ఖజానాపై పడబోతున్నదని ఒక అంచనా.

225 గిట్టుబాటు ధర ఎలాపెరుగుతుంది?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 6:

పి.కి శాఖ రికవరీపై చెరకుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర టన్నుకు 225 రూపాయలు గిట్టుబాటు ధర మాత్రం కాదని రైతుల వ్యతిరేక ధర మాత్రమేనని అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం. భాగారెడ్డి, ఎమ్మెల్యే శ్రీ ఎ. రత్నారావు, క్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ కె.ఎల్. మహేంద్రలన్నారు.

అదివారం నాడు వారు పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో చెరకు రైతులకు చెల్లిస్తున్న కనీస మద్దతు ధరను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని ఉచిత రవాణా సౌకర్యం కల్పించి టన్నుకు 300 రూపాయల చొప్పున కనీస మద్దతు ధరను చెల్లించాలని డిమాండ్ చేశారు.

హర్యానాముఖ్యమంత్రిఇటీవల 8శాతం రికవరీలో టన్నుకు 350 రూపాయలు కనీస మద్దతు ధరను ప్రకటించాలని పక్కన ఉత్తరప్రదేశ్‌లో టన్నుకు 330 రూపాయలు, తూర్పు ఉత్తర ప్రదేశ్‌లో 290 రూపాయలు చెల్లిస్తున్నారని వారు తెలిపారు.

హర్యానా ఉత్తరప్రదేశ్‌లలో చెరకును ఫ్యాక్టరీలకు తీసుకువెళ్లిన సరంలేదని ఫ్యాక్టరీలు కొన్ని సబ్ సెంటర్లను ఏర్పాటు చేస్తాయని అయితే మన రాష్ట్రంలో చెరకు రైతులు ఫ్యాక్టరీల వద్దకు తీసుకువెళ్ళాలని వారు తెలిపారు.

కర్నాటకలో గత సంవత్సరం చెరకు దాలాలవద్ద కనీస మద్దతు ధర టన్నుకు 290 రూపాయలు ఉంటేవని ఈ సంవత్సరం 350 రూపాయలుగా నిర్ణయించిందని మహారాష్ట్రంలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించి టన్నుకు 400కు రూపాయలు నుంచి 450రూపాయలుగా నిర్ణయించాలని వారు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు ఇటీవల అసెంబ్లీ సమావేశాలలో చెరకు మద్దతు ధర ఇతర రాష్ట్రాలు నిస్తూ అయన ప్రవర్తిన ముఖ్యమంత్రి తగినట్లుగా లేదని అయన విమర్శించారు.

ఒక ప్రశ్నకు సమాధానంగా మాజీ కాంగ్రెస్ వాదులందరు తిరిగి కాంగ్రెస్‌లో చేరాలని నాయు చేసిన విజ్ఞప్తికి మంచి స్పందన వస్తున్నదని, శ్రీ నాదెండ్ల భాస్కరరావు కూడా పార్టీలో చేరితే అయనను ఆహ్వానిస్తానని అయన తెలిపారు.

రేపు మధ్యాహ్నం మూడు నాలుగు గంటల మధ్య నాంపల్లిలోని పి. సి. సి. వద్దనే కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తామని అయన చెప్పాడు. జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా ఈనెల 14వ తేదీన హైదరాబాద్, విశాఖపట్టణంలలోగోష్టుల నిర్వహిస్తామని తెలిపాడు.

రాష్ట్రంలో ఉపఎన్నికలకు తేదీ ప్రకటిస్తే అభ్యర్థులను నిలబెడుతామని ఎవరి పెద్దమనుష్యుడైనా అడిగితే అభ్యర్థులను నిలబెడుతామని అయన అన్నాడు.

పత్తిపాడులో పార్టీ పోటీపెట్టనందులోగడ సి.సి.సి అధ్యక్షుడు ప్రకటించారని గుర్తుచేయగా అయన ఆవిధంగా అయన చెప్పుంటే అస్తులు జరుగుతుందని అయితే ఏ విషయం అయనను అడగి తెలుసుకుంటామని చెప్పాడు.

కిరాయి సైనికులు దాసోహం బందీలు అందరూ క్షేమం

న్యూఢిల్లీ, నవంబర్ 6:

మాల్దీవులపై దాడి చేసిన శ్రీలంక కిరాయి సైనికులు అదివారం ఉదయం భారత నౌకాదళానికి లొంగిపోయారు.

మాల్దీవుల సురక్షిత ప్రదేశం "ప్రోగ్రెస్ లైట్" అనే నౌకలో పారిపోతుండగా భారత నౌకాదళానికి చెందిన "ఐ. ఎన్. ఎస్. గోదావరి" నౌక వెంటాడింది.

మాల్దీవుల రాజధాని మాలె. శ్రీలంకకు మధ్య సముద్రంలో వాడు దొంగిపోయాడు.

కిరాయి సైనికుల నౌకలో బందీలుగా పట్టుబడిపోయిన 25 మందిలో యిద్దరిని సోమవారం నాడు కాల్చివేశారని బి.బి.సి ప్రసారం చేసిన వార్తను అధికారులు ఖండించారు.

బందీల విడుదలకు దర్పాలు జరుపుతున్న వారిపై ఒత్తిడి తీసుకు రావటానికి కిరాలు సైనికులు నౌక కేప్టన్ శ్రీ జయదేవన్ చేత అలాటి ప్రకటన చేయించి వుంటారని భావిస్తున్నారు.

దొంగిపోయిన 12మంది కిరాయి సైనికుల పేర్లను వారి గత చరిత్రను కనుగొనటానికి శ్రీలంక ప్రభుత్వానికి పంపినట్లు మాల్దీవుల విదేశాంగ మంత్రి జమీల్ తెలిపాడు.

శ్రీలంకలో శాశ్వత నివాసం ఏర్పరుచుకున్న ముగ్గురు మాల్దీవియన్లు యీ కుట్రదారులన్నారని అయన తెలిపాడు. ఈ దాడిచేసిన కిరాయి సైనికులందరికీ శ్రీలంకలోని తమిళ ఉగ్రవాదులతో సంబంధం వుందని ఆయన అన్నాడు. నౌక నుంచి విడుదలయిన బందీలు అందరూ క్షేమంగా వున్నారు.

గురువారం కిరాయి సైనికుల దాడిలో గాయపడిన 7గురిని త్రివేంద్రం అనువత్రిక తరలించారు.

మాల్దీవుల రాజధాని మాలెలో ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉంది. వానకురిసి చెలిసినట్లయింది. అంటున్నారు. పట్టణ వాసులు.

తన కేపిటంలో తుపాకీ కాల్పులు విషయం అదే మొదటిసారని, అసలు ఏం జరిగిందో జడుగుతుంటే అంత బట్టలేదని అంబాసు శ్రీ సయ్యద్ అమీర్ అజ్జులా.

ఇంకా ఇప్పటికు కూడా మాల్దీవుల రక్షణ దళాలు కిరాయి సైనికులతో యుద్ధం జరిపినచోట రక్తపు చారికలు కనబడుతున్నాయి. ఈ దేశపు ఆదాయం ముఖ్యంగా చేపల చేటమీద, పర్యాటకుల మీద ఆధారపడి ఉంది.

ఇస్లామిక్ శాస్త్రప్రకారం మాల్దీవుల పాటలు పద్యాలు రాగకూడదు. అయితే పర్యటించడానికి వచ్చే విదేశీయులు త్రాగడానికి వీలుగా ప్రత్యేక దీవులను కూడా ఏర్పాటు చేశారు.

దేశపు మొత్తం రక్షణదళ సిబ్బంది సంఖ్య 12వందలు మాత్రమే, ప్రస్తుతం వీరు భారత భద్రతాదళాలతో కలసి పనంలో నక్షత్రి తిరుగుతున్నారు.

ఇది "గరుడవిహార వాటిక"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబర్ 6:

పేటాడు విహంగాలయిన రాబందుల, గ్రద్దల, డేగల విహార వాటికను నెహ్రూ జంతు ప్రదర్శనశాలలో అటవీశాఖ మంత్రి శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు అదివారం నాడు ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ కృష్ణమ నాయుడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రపంచంలో కుమారు 290 రాబందు పేటాడు పక్షులు వున్నాయనీ, మన రాష్ట్రంలో 23 రాబందు పేటాడు పక్షులున్నాయనీ, అంతరించిపోయిన ఈ రాబందుల సంఖ్యను పెంచాలనే లక్ష్యంతో ప్రత్యేక వాటికను ఏర్పాటు చేస్తున్నామని చెప్పాడు.

పేటాడు విహంగాల ప్రత్యేక వాటికను ఏర్పాటు చేయటం దేశంలోని జంతుప్రదర్శన శాలల్లో ఇదే ప్రథమ మని అయన తెలిపాడు.

ఇదే విధంగా 1990నాటికంతా రెండు లక్షలు చెల్లించి నీటి కుక్కల కోసం, అడవి లక్షలు చెల్లించి సరీసృపాల జగత్తు రెండవ దశను, ప్రత్యేక వాటికలను నెహ్రూ జంతుప్రదర్శన శాలలో ప్రారంభమవుతాయని, ప్రస్తుతం అవన్నీ నిర్మాణ దశలో వున్నాయని అటవీశాఖ మంత్రి తెలిపారు.

1995నాటికి వివిధ కీటకాలకోసం అయిదులక్షలు చెల్లించి ఒక ప్రత్యేక వాటికను, పదిలక్షలు చెల్లించి సీతాకోకచిలుకల సఫారీని, 20లక్షలు చెల్లించి కొండచిలువల సఫారీని, 20 లక్షలు చెల్లించి ఎల్లూకాల సఫారీని ఏర్పాటుచేస్తామనికూడా శ్రీ నాయుడు తెలిపాడు.

ఇది ఇలా వుండగా అదిశ్వరలో పక్షులజన్మదినంనుంచి నెహ్రూ జంతు ప్రదర్శనశాలకు చింపాంజీలను, గొరిల్లాలను, అమెరికా సింహాలయిన న్యూమాలను, జాగ్వార్లను తెప్పించుకోనున్నామని అయన తెలిపాడు.

కాగా తిరుపతిలో కూడా పేటాడు విహంగాల వాటికను ఏర్పాటు చేస్తామనీ, మూడు కోట్లు చెల్లించి విశాఖపట్టణంలో సముద్ర జీవరాశుల సముదాయాన్ని కూడా ప్రారంభిస్తామని అయన పేర్కొన్నాడు.

దేశంలోని అన్ని జంతు ప్రదర్శన శాలల్లోని జంతువుల మరణాలలో పోలిస్తే మన జంతు ప్రదర్శన శాలలో జంతువుల మరణాల శాతం చాలా తక్కువని అయన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పాడు.

అయితే పరిసరాలలో చేరుకొని పోయిన కాలుష్య ప్రభావంవల్ల జంతువులు కొన్ని చనిపోతున్నాయనీ అయితే కాలుష్యాన్ని నిరోధించేందుకు చర్యలు తీసుకుంటున్నాయని కూడా అయన చెప్పాడు.

శ్రీలంక పార్లమెంటు రద్దవడం ఖాయమా?

కొలంబో, నవంబర్ 6:

సుమారు 11 సంవత్సరాల తరువాత శ్రీలంకలో రాజకీయ ప్రత్యర్థులైన శ్రీ జయవర్ధనే శ్రీమతి బండారు నాయకేలు సమావేశం కావడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఈ సమావేశం వల్ల పార్లమెంటును రద్దు చేసి ఎన్నికలు నిర్వహిస్తారనే వాదనకు సరికొత్త బలం చేకూరింది.

రెండు గంటలు పాటు జరిగిన ఈ సమావేశంలో ఇద్దరునాయకులున్నవిషయాలుపంచుకున్నారని శ్రీలంక ప్రధానమంత్రి సెలవిచ్చారు. యునైటెడ్ నేషనల్ పార్టీ 1977లో అధికారానికి వచ్చిన తరువాత ఇదువుడు కలవడం ఇదే ప్రథమం.

జనతా విముక్తి పెరు మన (జెవిపి) తిరుగుబాటుకు సన్నద్ధత చెప్పినప్పటికీ పార్లమెంట్‌ను రద్దుచేసే ఎన్నికలు జరపాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిశీలించగలనని శ్రీజయవర్ధనే పేర్కొన్నాడు.

శ్రీలంకలో ప్రేమదాస పార్టీకి దెబ్బకి విపేదాలు తలెత్తడంలో 8 పార్టీల కూటమి కాబోయిన కార్యకర్తల సమావేశం జరిగింది. శ్రీమతి బండారు నాయకే ఎన్నికలందేవి గుర్తుగానైనా పోటీ చేస్తామని పార్టీఅధినాయకురాలు ప్రకటించారు. అధ్యక్ష ఎన్నికలపై ప్రతిపక్ష అభ్యర్థిగా సమావేశంనాడు అసెంబ్లీ నామినేషన్ దాఖలు చేస్తారు. రాయబారిగా వచ్చిన విదేశాలు పరిష్కరించడం సులభమేనని అధికారులు తెలిపారు.

ప్రభుత్వ ఆహ్వానాన్ని జెవిపి చేత అంగీకరించనందులో ఏ కూటమి విభజనైనప్పటికీ, దేనిని ప్రత్యామ్నాయపెట్టి మిగిలిన ప్రతిపక్షాలు ప్రభుత్వంలో చేరి విజయమైన కృషిచేయాలని ఒక మంత్రి సంగా అభిప్రాయపడ్డారు. ఈ ఇదు పక్షాల నాయకుల కలయిక గురువారం జరిగిందేనని చెప్పినట్లు.

గోదావరిఈదుతున్నదెవరు?

హైదరాబాద్, నవంబర్ 6:

రాష్ట్రంలో కాంగ్రెస్ - టి.డి.పి. లకు వామపక్ష ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయాన్ని రూపొందించటానికి సి.పి.ఐ. రాష్ట్ర కార్యదర్శి, అర్. సి.పి.ఎం కలుపుకోవటం కుక్కతోక పట్టి గోదావరి ఈదినట్లుందని సి.పి.ఎం నాయకుడు శ్రీదూకిరేని జనవపున్నయ్య చేసిన వ్యాఖ్యలను సి.పి.ఐ. కార్యదర్శి శ్రీ గిరిప్రసాద్ ఖండించాడు.

శ్రీ ఎన్.టి. రామారావు వంటి అభ్యుదయ నిరోధకులతో కలిసి సి.పి.ఎం. పోటీచేయాన్ని నిర్మించదలచిందని తాము అంటే అది జనవపున్నయ్యకు సమంగా పోవటమేనని శ్రీ గిరిప్రసాద్ అన్నాడు. శ్రీ జనవపున్నయ్య మాటలు వామపక్ష ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయాన్ని అడ్డుకోవటమే అవుతుందన్నాడు.

అభ్యుదయ నిరోధకమైన తెలుగుదేశం ప్రభుత్వాన్ని బలపరచటం ద్వారా రాష్ట్రం తిరిగి కాంగ్రెస్ చేతుల్లోకిపోకుండా చూడగలమని శ్రీ జనవపున్నయ్య భావించడం పొరపాటని అయన అన్నాడు.

నగరాలలో, పట్టణాలలో పలుకుబడి పొందుతున్నానని సగర్వించిన శ్రీ రామారావు వ్యతిరేకవాసులు తన శత్రువులని ప్రకటించారని, గ్రామీణులు కూడ తన శత్రువులని ప్రకటించి పద్రాడో, గండిపేటలో పరాజయాన్నే రోజు అట్టి చూపాన వుంటకపోవచ్చని శ్రీ గిరిప్రసాద్ అన్నాడు.

సి.పి.ఐ.కి మార్క్స్, ఎంగిల్స్‌లో సమ్మకంలేదని శ్రీ జనవపున్నయ్య అనడం విడ్డూరంగావుందని. సి.పి.ఐ.కి ఎం.ఎల్.ఆర్ అవతారంలో నమ్మకం లేదని శ్రీ జనవపున్నయ్యకు వుందని సి.పి.ఐకి జనవపున్నయ్యకుగల లేదా ఉద్దేశమని శ్రీ గిరిప్రసాద్ అన్నాడు.

వామపక్షీకరణల చట్టంలోలోపాలు దొలగించి అమలు జరుపడానికి నిరా

(మిగతా 2 వ పేజీలో)

1500 పాకలు తీసి పారేసారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 6:

రంగారెడ్డి జిల్లా పటుబుల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా గుడిసెలు వేసుకున్న 1500 మందిని రెగులరైజేషనుకు అధికారులు ప్రయత్నించినప్పుడు గుడిసెలు అక్రమంగా వేసారంటూ పోలీసులు స్పష్టంగా లాఠీ చార్జ్ జరిపారు.

ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా 6 ఎకరాల స్థలంలో 1500 గుడిసెలు వేసుకొన్న వారిని రంగారెడ్డి జిల్లా రెవిన్యూ అధికారులు ఈ లోజు తొలగించారు.

ఈ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొని వున్నందువల్ల నాలుగు ప్లాటూన్ల పోలీసు బలగాన్ని అక్కడే ఉంచారు.

రంగారెడ్డి జిల్లా పటుబుల్లాపూర్ గ్రామంలో సర్వేనెం 103లో ప్రభుత్వ భూమిలో నివసిస్తున్నట్లు, పటుగువర్గాల ప్రజలు నివసిస్తున్న గుడిసెలను రంగారెడ్డి జిల్లా పోలీసులు రెవిన్యూ అధికారులు తెలుగుదేశం కార్యకర్తలు తెలుగుదేశం నాయకులు తమని బలవంతగా తగులబెట్టి, వారిని ఇబ్బందులకు గురిచేసారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే శ్రీ పట్నంలో రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రగవర్నర్ అధ్యక్షుడు శ్రీ కృష్ణకిషన్ రెడ్డి, ఎం.డి.ఓ.

దీపావళి దుకాణం దగ్ధం 14 మంది మృతి

పాట్నా, నవంబర్ 6:

శనివారం రాత్రి ఇక్కడ ఒక దీపావళి మందుల దుకాణం దగ్ధమయి నప్పుడు 14 మంది సజీవ దహనమయ్యారు.

అరుకోట్ల ఆంధ్రులకు అన్నేపైకైక నాయకుడు

హైదరాబాదు, నవంబర్ 6:

దేశంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోకన్నా అతికొద్ది సమయములో తెలుగుదేశం ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని, దేశంలోనే పేదల అభ్యున్నతికి పాటుపడుతున్న మొట్టమొదటి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమని యల్.బి. నగర్‌లో ఏర్పాటు చేసిన మూడవ వ్యాన్ (యల్బీ. నగర్ క్రా. హయత్‌నగర్) కార్యకర్తల శిక్షణా శిబిరంలో రాష్ట్ర విద్యా శాఖా మంత్రి శ్రీ ఇంద్రారెడ్డి అన్నాడు.

రాష్ట్రంలో రామారావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు గోరంతను కొండంతలుచేసి అల్లరి చేయాలని చూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వాన్ని, రామారావును అభాసుపాలు చేయడానికి చూస్తున్నారని వాటన్నింటిని ప్రజలకు తెలియ జేయాలని కార్యకర్తలకు ఆయన సూచించాడు.

రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టులను పెండింగ్‌లో వుంచిందని పల్లెలు పాస్‌చేయడం లేదని, ఆయన ఆరోపించాడు.

రాష్ట్రంలో రామారావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక రేపు తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని రాయలసీమ కాంగ్రెస్ నాయకులు అల్లర్లు చేయాలని చూస్తున్నారని రాయలసీమ సంతి గెలుపొందిన రామారావు అన్నిప్రాంతాలు సమానమని అనుకోట్ల ఆంధ్రులకు ఏకైక నాయకుడు రామారావు అని అతనిని ఎదిరించే శక్తి లేదని ఆయన అన్నాడు. రాష్ట్రంలో రామారావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆపించాలని లేనట్లయితే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని, కాంగ్రెస్ వాడు అనేక విధాల ప్రయత్నిస్తున్నారని అవన్ని ప్రజలకు తెలుసని ఈసారి జరిగే పార్లమెంటు ఎన్నికలలో కూడా నేషనల్ ఫ్రంటుచైర్మన్ నందమూరి నాయకత్వంలో ఉత్తర ఆంధ్రలో కూడా ప్రతిపక్షాలు విజయం కాంగ్రెస్‌ను మోగిస్తాయని కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోయిందని శ్రీ ఇంద్రారెడ్డి తెలిపాడు.

ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ వారు చేస్తున్న కుటిల రాజకీయాన్ని ప్రజలకు సవివరంగా తెలియజేయాలని, ప్రత్యేక మునిసిపాలిటీలో కాంగ్రెస్ విలీనమౌతుందని కనీస సౌకర్యాలు కల్పించడంలోకూడా విఫలమౌతున్నాయని, వాటన్నింటిని ప్రజలకు వివరించాలని, తెలుగుదేశం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా తెలుగుదేశం కార్యకర్తలు కృషి చేయాలని, రంగారెడ్డి జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ దేవేందర్ గౌడ్ కార్యకర్తలకు సూచించారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా గాని శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటంటే దేశంలో ఉన్న దారిద్రతనాన్ని రూపుమాపడానికేనని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మంచి వక్త, యల్.బి.నగర్ తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ మల్లారం నర్సింహ్మారెడ్డి అన్నాడు. అలాగే అన్న రామారావు చేస్తున్న అభివృద్ధిని కార్యకర్తలకు వివరించడానికి కార్యకర్తలంతా కైతవ్యం చేయడానికి ఈ శిక్షణాశిబిరాలు ఎంతో అవసరమని ఆయన అన్నాడు.

ఈ శిక్షణాశిబిరాలకు ముఖ్య సంచాలకులుగా యాదగిరి, మహబూబ్‌నగర్ తెలుగుదేశం నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీవిజాన్‌గార్డు వ్యవహరించారు.

ఈశిక్షణా శిబిరాలకు,శ్రీనరసింహారావు సానుబాల్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, సామనరసింహారెడ్డి, గుంటి జంగయ్య, సల్లాపిరారెడ్డి, జిల్లెల కృష్ణారెడ్డి,అశోక్ కుమార్‌గౌడ్, హయత్‌నగర్ దాన్‌రెడ్డి, నాగరాజు, రాచు కృష్ణమూర్తికొన్నిలక్షల్లు, వార్డు అధ్యక్షులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఈశిక్షణా శిబిరాలకు దాదాపు 2వేల మంది కార్యకర్తలు హాజరయ్యారు.

ప్రాణాలను హరించే అదృశ్యవాయువు

న్యూఢిల్లీ, నవంబర్ 6:

భూమి నుండి సహజంగా పుట్టే ఒక అదృశ్యవాయువుమానవమనుగడకు ప్రాణాపాయం తెచ్చేదిగా ఉంది. దాని పేరు 'రాడన్' రేడియం ధాతువుశిథిలమైపోతే దాని నుండి వాయురూపంలో పుట్టే రేడియోధార్మిక ధాతువుమ రాడన్ అంటారు. ఇది యురేనియం నుండి పుట్టే. ఇళ్ళలోకి పునాదులు ద్వారా చొరబడుతుంది.

గ్రనైట్ రాళ్లు ఎక్కువగా ఉండే భూభాగంలో ఇది నిడపాయంగా చెదిరిపోతుంది. కాని వీటి పౌండేషన్ మీద భవనాలు కడితే ఈ వాయువులోనికి ప్రవేశిస్తుంది. మంచిసీళ్లను కూడా కలుషితం చేసే అవకాశం ఉంది.

రాడన్ వాయువు రేడియోధార్మిక కణాలుగా విడిపోతుంది. అవాయువును కాని పీలిస్తే ఊపిరితిత్తుల్లోకాన్సర్ వచ్చే అవకాశాలు తిన్నాయి.

రాడన్ వాయువు వల్ల ఎంతమంది ప్రజలకు అపాయం కలుగుతుందిః అది ఎంత ప్రమాదమైందో తెలియడానికి సమాచారం లేదు.

అణు ధార్మిక ప్రసార రక్షణ జాతీయ కేంద్రం వారి లోగట్టు అధ్యయనం ఊపిరితిత్తుల కాన్సర్ వ్యాధి వ్యక్తులలో 10శాతం రాడన్ వాయువు కణాలు పీల్చడం వల్లనే కలుగుతున్నాయని తెలుస్తోంది.

50 ఏళ్ల క్రితం రేడియోధార్మిక ప్రసారం ఆరోగ్యవంతమైనదని భావించేవారు. రేడియో ధార్మికశక్తి ఉన్నజలాల్లోనుబురదలోను స్నానాలు చేసేవారు పీళ్లను తాగేవారు.

రాడన్ వాయు ప్రసారంలో నుండి వెలువడే హీలియం వంటి పదార్థాలు ఎక్కువ కాలం ఉండవు. అయినా రాడన్‌వాయువు పీలుస్తున్న కొద్ది ఎప్పటికైనా కాన్సర్ రావచ్చు.

రాడన్‌వల్ల కలిగే అపాయాన్ని కొన్నేళ్ల క్రితం రేడియేషన్ పరికరాలు ప్రయోగించే హెల్త్ వర్కర్లు స్వీడన్ రాజధాని స్టాక్‌హోం చుట్టు పల్ల భూమిని తవ్వుతూ ఉండగా వాడ కనిపెట్టారు.

రాడన్‌వల్ల అపాయం తెలియగానే ప్రజల్లోభయభ్రాంతులుఅలముకొన్నాయి. కట్టుకొన్న ఇంటి పౌండేషన్ నుండి ప్రమాదం కలగవచ్చునని తెలుసుకున్నారు.

1960లో స్వీడన్‌లోని భవనాల్లో రాడన్ ఉన్నట్లు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించాడు.

1978లో పటిక,వంటి పదార్థం కనబడే భూమిపై ఇళ్ల కట్టుకోరాదని స్వీడన్‌లోని మునిసిపాలిటీలు ప్రజలను హెచ్చరించాయి.

స్వీడన్ భూగర్భ శాస్త్రజ్ఞులు దేశంలోని 10 శాతం భూమిలో రేడియో ధార్మిక శక్తి ఉందని తెలిపారు.

ఈ వార్త తెలియగానే ఇళ్ళధరలు పడిపోయాయి.

ఒక్క స్వీడన్‌లోనేకాదు రాడాన్ ఉన్న ఫిన్‌లాండ్, డెన్మార్క్, ఫ్రాన్స్, ఐస్‌లాండ్ నార్వే, ఇటలీ, బ్రిటన్, అమెరికా, కెనడా దేశాలవారికి కూడా హెచ్చరిక చేశారు.

ప్రపంచంలో అణుశక్తి స్టేషన్లకు, అణ్వస్త్ర శరీరాగారంలో అణుశక్తి ప్రేరుడు పదార్థాల రాపుబంకు, కేన్సర్ రోగానికి గురిచేసే రసాయనాలకు, హైకాకర్లకు, పెర్రర్లకు భయపడినా ఏదో పడ్డాబాటులో, ధైర్యం తెచ్చుకొని బతుకుతున్నాం. వీటిపోపాటు రాడన్ కూడా వచ్చిపడింది. చల్లగా ఇల్లు చేరుకొని కలోగంతో తాగి పడుకుందామంటే వీలులేకుండా పోతోందని ఒక నివేదిక తెలిపింది.

రాడన్ గానువల్ల ఏటా 700 మృతులు ఒక్క స్వీడన్‌లోనే సంభవిస్తున్నాయి. 1990నాటికి ఈ సంఖ్య ద్విగుణీకృతం కావచ్చు. రాడన్ వాయువీడిత ప్రాంతంలో 40 పేల ఇళ్ళలో నివసించే లక్షమందికి మృత్యువు వాటిల్లోకాకుండా నట్టింట్లోనే తారసిల్లుతుంది.

దేవుళ్ళలాంటి డాక్టర్లు మాత్రం ఏభయంలేదని వరంఇచ్చారు. రాడన్ వాయువు బయటపడి, దాని ఫలితాలు తెలిసేసరికి 30,40 సంవత్సరాలు పడుతుందన్నారు.

రక్షణ కావలసిన తెరలపైన ఇళ్లు కట్టుకోవడం మొదలుపెట్టారు. ఈపట్టణ ప్రమాదస్థాయికి 45మీటర్ల ఎత్తున ఉంటుంది.

80శాతం ఊపిరితిత్తుల కాన్సర్ వ్యాధి సిగరెట్లు తాగడం వల్లవస్తే 10 శాతం మాత్రమే రాడన్ వాయువు పీల్చడం వల్ల వస్తోంది.

హైదరాబాద్ క్రికెట్‌జట్టు కెప్టెన్ శివలాల్ యాదవ్

హైదరాబాద్, నవంబరు 6:

ఈసంవత్సరం రంజీట్రోఫీ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లన్నింటికీ హైదరాబాద్ జట్టుకెప్టెన్‌గా మాజీ టెస్ట్ ఆల్‌రౌండర్ ఎస్. శివలాల్‌యాదవ్‌ను ఎంపిక చేశామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం.ఆర్ మాన్ సింగ్ ప్రకటించారు. ఈ సంవత్సరం రంజీట్రోఫీ టోర్నమెంటులో హైదరాబాద్ జట్టు తమ మొదటి మ్యాచ్‌లో ఈనెల 22వ తేదీ నుండి హైదరాబాద్‌లో కేరళ జట్టుతో పోటీ పడుతుంది.

మహబూబ్‌నగర్‌లో జిల్లాకలెక్టర్ పెరాప్

మహబూబ్‌నగర్, నవంబర్ 6:

పాలమూరు జిల్లా జర్నలిస్టుల అందోళన కార్యక్రమంలో భాగంగా 2వ తేదీ ఉదయం జిల్లాకలెక్టర్ శ్రీ సి. ఎల్. బి. ఎల్ రావులో వెనుకంజగా జర్నలిస్టులు అయన్ని పెరాప్ చేశారు. ఈవర్య జర్నలిస్టుల శిబిరం ముందు జరగబోయే ఏమీ తెలియక కలెక్టరు రాజనుపెనుకకుదీసుకొనివెళ్ళిపోయాడు. జర్నలిస్టులపట్ల కలెక్టరు వైఖరికి నిరసన తెలిపి "కలెక్టర్ గో బాక్" అనిబక్కపెట్టిన నినాదంచేశారు. పాడ్ నగర్ విలేకరిపై పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి చేసిన దాడిపై చర్య తీసుకొని అతనిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు.

రెండవరోజు నిరాహారదీక్ష శిబిరంలో ఓలేనుడులు శ్రీ బరార్ విజయకుమార్, శ్రీ సుబ్బారావు శ్రీఎస్. శివాజి, శ్రీ బి. అంజయ్య, శ్రీ అప్రజ్ నులున్ పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడిచేసిన వారిపై వెంటనే చర్యతీసుకోవాలని జర్నలిస్టుల యూనియన్ కోరింది.

నిరాహారదీక్ష

మహబూబ్‌నగర్ జిల్లాలో ఇటీవల జర్నలిస్టులపై జరిగిన దాడుల పట్ల ప్రభుత్వ యంత్రాంగం పోలీసు అధికారులు చూపిస్తున్న నిర్లక్ష్యవైఖరికి నిరసనగా 1వతేదీఉదయం జిల్లాకలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా జర్నలిస్టుల సంఘం నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించింది.

ఈ నిరాహారదీక్ష శిబిరం జర్నలిస్టులపై దాడిచేసిన వారిపై చర్యతీసుకునే వరకు కొనసాగుతుందని జిల్లా జర్నలిస్టుల సంఘం పేర్కొన్నది.

సారా కంట్రాక్టర్లు లందాడి గిరిజనులపై సాగిస్తున్న అత్యాచారాలను, దాడులను పత్రికల్లో వెలుగులోకి తెచ్చిన ఆత్మ కూడ "ఉదయం" విలేఖరి శ్రీ ఎ. రాధాకృష్ణపై గతనెల 26న హత్యాప్రయత్నం చేసి యిటీపం కిడ్నాప్‌చేసి ఎత్తుకెళ్ళిన ఈవిషయంలో పోలీసు అధికారులు ఎలాంటి చర్య తీసుకోవడంలేదని జర్నలిస్టుల సంఘం ఆరోపించింది. గతనెల 15వ పాడ్ నగర్ 'ఆంధ్రజ్యోతి' విలేఖరి శ్రీ బి. అంజయ్య యాదవ్‌పై వార్డు మెంబర్ ముఖ్యమంత్రికి పంపిన విజ్ఞాపన పత్రంలో చేసిన ఆరోపణలను పత్రికలో ప్రచురించిందుకు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ నర్సింహులు హత్యాప్రయత్నం చేసినప్పటికి ఆ అధికారిని బదిలీచేయకపోవడం, ఆ అధికారికి వత్తాసు పలుకుతూ ఎలాంటి చర్యను తీసుకోవడంలేదని జిల్లా జర్నలిస్టుల సంఘం ఆరోపించింది.

మొదటిరోజు నిరవధిక నిరాహారదీక్ష శిబిరంలో జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు శ్రీ కె. రమురామయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ విరిమిటి పరశురాంశర్మ, కోశాధికారి శ్రీ వేణుగోపాల్, మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ వెలిజాల చంద్రశేఖర్ గౌడ్, జిల్లా జర్నలిస్టు శ్రీఎం. గిరిధర్ అలంపూర్ విలేఖరులు శ్రీ పాండురంగస్వామి, శ్రీ దృవకుమార్ మైత్రి సాగ్గొన్నారు. ఈనెల 9 వరకు దీక్ష శిబిరాలు నిర్వహిస్తామని సంఘం తెలిపింది.

జిల్లా జర్నలిస్టులు ప్రారంభించిన నిరాహారదీక్ష శిబిరాన్ని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ శ్రీ శేఖరి అంజిక్రిష్ణారెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ దాసరి కృష్ణయ్యగౌడ్, బి.జె.పి. రాష్ట్ర కార్యదర్శి శ్రీ బి. రాజేందర్ రెడ్డి, బి.జె.వై.ఎం. జిల్లా కార్యదర్శి శ్రీ కె. రాములు, తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు శ్రీపి.నారాయణస్వామి, సి.పి.ఐ(యం) పట్టణకమిటి అధ్యక్షులు శ్రీబాలకిష్టయ్య గౌడ్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు శ్రీ గోపాల్, తెలుగుయువతరాష్ట్రకార్యవర్గ సభ్యులు శ్రీ బి. నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్‌కమిటి కార్యదర్శి శ్రీ రాములు గౌడ్,శ్రీ యస్.ప్రకాష్ శిబిర పార్టీ నాయకులు సందర్శించి తమ మద్దతును ప్రకటించారు. నేడు మహబూబ్‌నగర్ పట్టణ బంద్‌కు అఖిలపక్ష పట్టణ కమిటీ పిలుపునిచ్చింది.

మద్రాసు, నవంబర్ 6:

భారీవర్షాల కారణంగా ఒక ఇంటి ప్రహరీగోడ ప్రక్కనేఉన్న గుడిసెపై ఈరోజు ఉదయం కూలిపోవడంతో ముగ్గురు మహిళలతోసహా నలుగురు గాయపడ్డారు. ఈసంఘటన తాంబరం నగర్‌వద్ద జరిగింది.

కల్లుకాంపౌండ్ ఎత్తివేయాలి

గుడి సెవాసుల మొర

హైదరాబాద్, నవంబర్ 5:

నిజాంద్రాబాద్‌లోని రసూల్‌పురా ఇందిరమ్మనగర్‌లో గుడిసెల ప్రక్కన కల్లు కాంపౌండ్ నిర్మించారు. దాదాపు 5వేల గుడిసెలుఉన్నాయి. ఈ గుడిసెల్లో నివసించే ప్రజలు కూలినాలి చేసి జీవిస్తున్నారు. వచ్చినదైనంతా కల్లు త్రాగడానికిపెట్టి భార్యాపిల్లలను పస్తు పెడుతున్నారు. లెట్రిన్‌కు పోవాలంటే ఇల్లు కాంపౌండు మైదానం గుండా పోవాలి. తప్పత్రాగినవాడు అడోవలో వచ్చే ఆడవాళ్ళను వేధిస్తున్నాడు. గుడిసెల్లోని ప్రజలు తెలుగుదేశం అస్తిత్వదడ శ్రీ అహ్మద్‌బిన్ ఫిరోజ్‌కు తమగోడును చెప్పుకున్నారు.

కల్లు కాంపౌండు ఎత్తివేయించే ప్రయత్నం చేస్తానని బస్తీ ప్రజలకు ఆయన హామీ ఇచ్చాడు. శ్రీ అహ్మద్ బిన్ ఫిరోజ్ కల్లు కంపౌండ్ నుమూసివేయాలి అని కల్లు కంపౌండ్ వ్యాపారం హెచ్చరించాడు. ఏదిఏమయినా ఈ కాంపౌండు వీదప్రజలను నష్ట పరచటానికే ఉందని తెలుగుదేశం కార్యకర్తలు కోరవ తీసుకొని దానిని ఎత్తివేయించాలని బస్తీ ప్రజలు పనిచేస్తున్నారు.

గోదారి ఈదుతున్నదెవరు?

(1 వ పేజీ తరువాయి)

కరించిన దేవాలయ భూముల కౌలుదార్ల హక్కులను ఒక్కటకలం పోటుతో రద్దు చేసిన ఎన్.జి.ఓలు టీవర్లు కార్మికులు కష్టపడి అర్థించుకున్న హక్కులను కాలరాచిన కార్మిక వ్యతిరేక చట్టాలు చేసిన ఇర్రిగేషన్ టాక్సును రెండు మూడింతలు పెంచిన శ్రీ ఎన్.టి. రామారావును సి.పి.ఎంలో సహా ఏవామపక్షమైనా ఎలా బలపరచగలదని శ్రీ గిరిప్రసాద్ ప్రశ్నించాడు.

శ్రీ రామారావు పాల ధరలు బస్సు ధరలు పెంచారని ఎంట్రీటాక్స్ ఓర్నోవర్ టాక్స్‌వంటి కొత్త పన్నులు విధించి సామాన్యుణ్ణి దాదుబెబ్బతీశారని కల్లుగీత, మత్స్య పారిశ్రామికుల సహకార సంఘాలను అణచివేశారని ఇలాంటి వ్యక్తిని వామపక్షాలు ఎలా సమర్థించగలవని శ్రీ గిరిప్రసాద్ ప్రశ్నించాడు.

అవినీతి బంధుప్రీతికి సంబంధించిన అనేక ఆరోపణల విషయంలో దోషిగా నిర్ధారించబడిన శ్రీ రామారావును సి.పి.ఎంలో సహా ఏ వామపక్షమైనా ఎలా బలపరచగలదని అయన అన్నాడు.

సి.పి.ఐ. కార్యకర్తలంటేనే కాక, కౌలు హక్కులు కాపాడు కోవటానికి పోరాడుతున్న విశాఖ జిల్లా గిరిజనులపై పెర్రర్లిస్ట్ వ్యతిరేక చట్టం క్రింద చర్య తీసుకున్న శ్రీరామారావు ప్రభుత్వాన్ని సి. పి. ఎం. తో సహా ఏ వామపక్షమైనా ఎలా సమర్థించగలదని అయన అన్నాడు.

కేంద్రాన్ని మిత్రుడు అని రామారావు అభివర్ణించడం దేశ సమైక్యత ప్రమాదకరమని శ్రీ గిరి ప్రసాద్ అన్నాడు. విచ్ఛిన్న శక్తులను శ్రీ రామారావు ఎన్నడూ విమర్శించలేదన్న విషయాన్ని సి. పి. ఎం. నాయకులు విస్మరించరాదన్నాడు. ఖలిస్తాన్, ఫేర్పాటు వాదులను దెబ్బ తీసిన బ్లూస్టార్, బ్లాక్ థండర్ పథకాలను శ్రీ రామారావు తీవ్రంగా విమర్శించిన విషయాన్ని కూడ ఆయన గుర్తు చేశాడు.

సి.పి.ఎం రాష్ట్రంలో శ్రీ ఎన్.టి.ఆర్.ను సమర్థించటం ఇక్కడ తెలుగుదేశం, బి.జె.పి.సి.పి.ఎం పొత్తు అవిర్భవించిందని, ఇదీ వామపక్షాల విధానంలో పొసగని విషయమని ఆయన అన్నాడు. సి.పి.ఎం లాంటిపార్టీలైనా తన పద్ధతి మార్చుకోవాలనేగాక ప్రజాస్వామ్య ప్రజ్ఞామయం ఎన్నికల్లో సహకరించాలని ఆయన కోరాడు.

హార్దిక శుభాకాంక్షలు

కలసి పనిచేద్దాం!

కాంగ్రెస్‌ను పటిష్టంచేద్దాం!



శ్రీ జనార్ధనరెడ్డికి చేయూతనిద్దాం!

శ్రీ రాజీవ్‌గాంధి నాయకత్వాన్ని సుస్థిరపరుద్దాం!

శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి

యువతరానికి ఓటింగ్ వయోపరిమితిని 18 సంవత్సరాలకు సవరించాలని ప్రతిపాదించిన శుభ సమయాన-మహిళా లోకానికి అన్ని ఎన్నికలలో 30శాతం మించి స్థానాలను కేటాయించాలని, నిరుపేదలలో ఉన్నత చదువులు చదివే వారికి ఉపకార వేతనం యివ్వాలని, నిస్సహాయులకు ఇండ్ల నిర్మాణంలో ఆర్థిక సహాయం అందించాలని-రైతులకు ఋణాల విషయంలో అనేక రాయితీలు-ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం-బడి పిల్లలకు పౌష్టికాహార సదుపాయం వంటి విప్లవాత్మకమైన మార్పులు తీసుకరావాలని యువ నాయకుడు శ్రీ రాజీవ్‌గాంధి నాయకత్వంలో తీసుకొంటున్న విప్లవాత్మకమైన మార్పులు మన రాష్ట్రంలో సమర్థవంతంగా వాటిని అమలు పర్చగల దిట్టగా భావించి మన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డిని నియమించిన శ్రీ రాజీవ్‌గాంధికి మా కృతజ్ఞతలు.

యీ రోజు మధ్యాహ్నం (7-11-88 సోమవారం) 3-4 గంటల మధ్య పై కార్యక్రమాల అమలుకు కృషిచేయు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జనార్ధనరెడ్డి కొలిపాకగా గాంధీభవనానికు విచ్చేయుచున్న సందర్భంలో అందరికి మా హార్దిక శుభాకాంక్షలు.

పొన్నాల లక్ష్మయ్య
కోశాధికారి
వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటి

విశ్వదర్శనం

అమెరికాలోనూ జనాభాసమస్యే!

అమెరికాలో వచ్చే శతాబ్దంలో జనాభా అధికమై అది ఒక సమస్యగా తయారవుతుంది అంటున్నారు శాస్త్రజ్ఞులు. ముఖ్యంగా జీవితకాలం పెరగటం వల్ల ఈ విధంగా జనాభా అధికమవుతుంది. అనుకుంటున్నారు.

2040వ సంవత్సరానికి అమెరికాలో 85 సంవత్సరాల పైబడ్డవారు 24 మిలియన్ల మంది ఉంటారని అంచనా. కాలిఫోర్నియా సదరన్ యూనివర్శిటీకి చెందిన జెరన్టాలాజీశాఖ, జాతీయ ఆరోగ్య అధికారులు సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ఆధారంగా ఈ అంచనాలు చేశారు.

67 సంవత్సరాల పైబడిన వారి సంఖ్య 87 మిలియన్లుంటుంది. అంటున్నారు. అయితే ఈఅధ్యయన బృందం చేసిన అంచనాలు, గణాంక విధానం చేసిన అంచనాలకు చాలా తేడా కనబడుతోంది.

దేశంలో పెరుగుతున్న వైద్య సదుపాయాలు, తదితర సౌకర్యాలవల్ల వచ్చే 50 సంవత్సరాలలో జీవన కాలం పెరుగుతుందని భావిస్తున్నారు. మరణాల సంఖ్య కూడా రెండు శాతం తగ్గుతుందని అంటున్నారు. వైద్య నిపుణులు, జనరాలజిస్టులు కూడా ఈ అధ్యయన బృందం నివేదికపై పే ఒగ్గుతున్నారు.

2040 నాటికి సాధారణ అమెరికన్ జీవిత కాలం 87 సంవత్సరాలకు పెరుగుతుంది. ఇది ప్రస్తుతం కన్న 17 సంవత్సరాలు ఎక్కువ. అలాగే గణాంక అధికారులు నిర్ణయించిన దానికన్నా కూడా 11 సంవత్సరాలు ఎక్కువగా ఉంది. ఇదేవిధంగా మహిళల విషయంలో జీవనకాలం 92సంవత్సరాలు ఉంటుంది ఇది ప్రస్తుతంకన్నా 14 సంవత్సరాలుఎక్కువ గణాంకశాఖ అధికారులు చెప్పినదాని ఉంది. కన్నా 9సంవత్సరాలు అధికం.

వైద్య శాస్త్రం ముందుకుతనంలో వచ్చే అనేక వ్యాధులను నివారించడంలో విపరీతంగా అభివృద్ధి చెందుతోందని ఈ అధ్యయనం పేర్కొంది. అంతేకాక గుండె జబ్బులు, మానసిక వ్యాధులు తగ్గించడంలో గణనీయమైన అభివృద్ధి సాధించే అవకాశం ఉందని వీరు పేర్కొన్నారు.

జీనితోడాటు అమెరికాలో మునలివారి ఆరోగ్యంకోసం తపన ఎక్కువైంది. వీరికోసం ప్రత్యేకంగా 'పాండ్రేవన్‌లు' ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రొత్త జీవనకాల వృద్ధితోపాటు ఆర్థిక, ఆరోగ్య పరిస్థితులను అమెరికా మెరుగుపరుచుకోకపోయినట్లయితే ఇది పెద్ద సమస్యగా తయారవుతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

ఎయిడ్స్‌పై యుద్ధప్రకటన

ఎయిడ్స్‌వ్యాధి అనేక దేశాలకు వ్యాపిస్తోంది. ఈ భయంకరమైనవ్యాధి పట్ల అన్నిదేశాలు హడలిపోతున్నాయి. ఎందుకంటే దీని నివారణకు సరి అయిన మందులేక పోవడమే కారణం. అగ్రదేశాల ప్రభుత్వాలు ఎంత జాగ్రత్తపడుతున్నా ఎయిడ్స్‌వ్యాధి ప్రవేశిస్తూనేవుంది. భారతదేశంలో కూడా ఎయిడ్స్‌రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని అంటున్నారు. ఈ వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్త చర్యలు ఎలా తీసుకోవాలో భారత ప్రభుత్వం ప్రచార సాధనాల ద్వారా తెలియజెబుతోంది. అయితే ఇక్కడ ముఖ్య విషయమేమిటంటే అరికంగా ఎయిడ్స్‌రోగులున్న అమెరికాలో అక్కడి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటున్నదనే అక్కడి పార్లమెంటు ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి ఏకరంగా శాసనమే తెచ్చింది. నివారణ, పరిశోధన పథకాలకోసం పదహారోట్ల డాలర్లు ఈ ఏడాదికి కేటాయించింది. ఎలాగైనాసరే ఈ వ్యాధిని విదూరంచేసే ఔషధాన్ని కనుగొనాలని అమెరికా ప్రభుత్వం పట్టుపట్టింది. ఈ దశాబ్దం ప్రారంభదశలోనే అమెరికాలో ఎయిడ్స్ ప్రాబల్యమైంది. ఇంతకాలానికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచినందుకు, పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినందుకు, దిల్లుతెచ్చినందుకు డెమొక్రాటిక్‌పార్టీ సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ హర్షం తెలిపారు. అయితే ఈ నిధులవల్ల అంతర్భూత పెట్టడించినవాడు కూడా వున్నాడు. వైద్యపరీక్షలో ఈ వ్యాధి సోకినదని నిర్ధారణ అయినప్పుడు, అలాంటి వ్యాధిగ్రస్తులపట్ల [illegible] ఆరోగ్యం ఈ నిధులలో లేకపోవడం. నివారకమని డెమొక్రాటిక్ ఎమ్మెల్యే హ్యారీ బాక్స్‌మాన్ అన్నారు.

ప్రయోగశాలలోని 290 మంది వైద్యనిపుణులను ఎయిడ్స్ పరిశోధన నియమించారు. కాని, ఈ కాలంలో ఎయిడ్స్ నివారణను తీర్చాలుచేసి క్రాంగాన్ని పెంచాలని ప్రయోగశాల అధికారులు కోరుతున్నారు. వచ్చే రెండేళ్ళవరకు ఏటా పదికోట్ల డాలర్లు ఎయిడ్స్‌రోగుల పరిశోధన పట్టాలని నిధులలో పేర్కొనబడింది. పరిశోధనలకోసం ఏటా 30 కోట్ల డాలర్లు పైన మూడేళ్ళపాటు ఖర్చుచేయాలని, ఈ వ్యాధి నివారణ మార్గాలను కనిపించి, ప్రమాదాన్ని గురించి ప్రజలలో ప్రచారం చేయడానికి, 30 కోట్ల డాలర్లు పైన మూడేళ్ళపాటు ఖర్చు పెట్టాలని కూడా ఈ నిధులలో పొందుపరచబడింది. అమెరికా సంపన్నదేశం కాబట్టి "ఎయిడ్స్"మీద పెద్ద యుద్ధం ప్రకటించగలిగింది. మంచిదేగదా.

ఐ.రా.స. ఆందోళన

ఆఫ్ఘనిస్థాన్ సమస్యపై జెనీవా ఒప్పందం [illegible] అమలు జరగడం మాత్రం ఆలస్యమవుతోంది. ఒప్పందానికి [illegible] అమలు పరచాలన్న చిత్తశుద్ధి వున్నట్లు కనిపించడంలేదు. ఒప్పందాన్ని అమలు పరచవలసిన వారు పరస్పరం నిందారోపణలకు దిగుతున్నారు. ఆఫ్ఘనిస్థాన్‌లో పోరాటం పూర్వం కన్నా ఇప్పుడు తీవ్ర రూపం ధరించింది. ఈ పరిస్థితిని గమనించిన అలీనరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ సమావేశమై జెనీవా ఒప్పందాన్ని చిత్తశుద్ధితో అమలు పరచాలని విస్తృత ప్రాతిపదికగల ప్రభుత్వాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని తీర్మానించింది.

ఈ తీర్మానాన్ని సమిగ్ర అధ్యక్షుడు డాంగే కన్నులో ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదించబడింది. ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నట్లు దీనిపైసంతకాలు చేసిన దేశాలు ఒకదానిపై ఒకటి ఆరోపణలు చేసుకోవడం దాదాపు విషయమని, పోరాటం కొనసాగినిచడంవల్ల అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని సమితి ప్రధాన కార్యదర్శి జేవియర్ పెరెజ్ డి క్యూయార్ అన్నారు. ఒప్పందం అమలు జరిగితేగాని, ఆఫ్ఘన్ శరణార్థులందరూ స్వదేశానికి తిరిగివెళ్ళవలసిన అవసరం రాదు. అంతేకాక, రొమ్ముని మూసాలనుపుల్లా ఆఫ్ఘనిస్థాన్ నుంచి సోవియట్ దళాలు ఉపసంహరించు కొనుట పూర్తికావలసి వుంది. ఆఫ్ఘన్ ప్రజలలోని అన్ని వర్గాలవారికి ప్రాతినిధ్యం వుండే జాతీయ ప్రభుత్వం కాబూల్‌లో ఏర్పాటు కావడం అవసరమని కూడా సమితి తీర్మానించింది. ఇతరుల జోక్యం లేకుండా, ఆఫ్ఘన్ ప్రజలు స్వతంత్రంగా అభివృద్ధి చెందడానికి అవకాశమివ్వాలని కోరింది. విస్తృత ప్రాతిపదికగల తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సమస్యపై ఆఫ్ఘనిస్థాన్‌లోని వివిధ వర్గాల ప్రతినిధులతో సంప్రదింపులు జరపడానికి సమితి ప్రత్యేక ప్రతినిధి డిగో కార్డోవెజ్ సిద్ధంగానే వున్నారని కూడా క్యూయార్ పేర్కొన్నాడు. సమితి తీర్మానాన్ని అమలు పరచడం ఎంత సరళ గౌరవిస్తాయో చేసిచూడాల్సిందే.

చైనాలో మత వ్యవహారం

చైనాలోని కేథలిక్ మత సంస్థతో సంబంధాలు పునరుద్ధరించుకునేందుకు వాటికన్ పితాధిపతులు కొంతకాలంగా ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలలో భాగంగా పోప్ జాన్‌పాల్ వచ్చే డిసెంబరులో మకావోలో చైనా అధికారులను కలుసుకునే అవకాశం వున్నట్లు రోమ్‌లోని కేథలిక్ మత వర్గాల వారు అన్నారు. కాని చైనా రాజధాని బీజింగ్‌లో మాత్రం ఇందుకు విరుద్ధమైన ప్రకటనలు వచ్చాయి. పోప్‌ను చైనావారెవరూ కలిసే అవకాశమే లేదంటూ, విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి శ్రీమతి లీఆన్ హువా ఇటీవల స్పష్టం చేశారు. చైనాలోని కేథలిక్ పీఠంవారు స్వతంత్ర విధానం అనుసరిస్తున్నారని, ఏ విదేశీ సంస్థగాని, చైనా కేథలిక్ మత పీఠంపై ఆధిపత్యం కలిగిలేదని, అందువల్ల ఈ విషయంలో పోప్‌ను, చైనా అధికారులు కలుసుకొని మాట్లాడే అవకాశంలేదని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లీఆన్‌హువా మరో విషయాన్ని నొక్కి చెప్పారు. వాటికన్ పీఠం వారు తైవాన్‌లో దౌత్యసంబంధాలు పెట్టుకున్నారు. మరి, చైనాయేమో తైవాన్‌ను ఒక రాష్ట్రంగా పరిగణిస్తోంది. అటువంటప్పుడు, తైవాన్‌తో వాటికన్లు దౌత్యసంబంధాలు కలిగివుండటమంటే, చైనా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకున్నట్లే అవుతుంది. కాబట్టి పీకింగ్ ప్రభుత్వాన్ని మాత్రమే వాటికన్ పీఠాధిపతి నేరలు గుర్తించాలి," అని ఆమె ఖండితంగా చెప్పారు. చైనా కమ్యూనిస్టుదేశం. తమ దేశంలోని మత వ్యవహారాలలో ఇతరుల జోక్యం ప్రమాదమని చైనా ప్రభుత్వాధినేతలు భావించినట్లు ఈ వ్యవహారాన్నిబట్టి అర్థమవుతోంది.

విప్లవోన్ముఖంగా మౌలానా

మౌలానా అబుల్‌కలాం ఆజాద్ ఒకసారి బెంగాల్ విప్లవవాదులలో చేరి పోరాడినట్టున్నారట! ఆ ప్రయత్నంలో ఆయన వ్రాసిన కొన్ని లేఖలు కాగితాలు పాట్నాలోని ఖుదాబక్ష్ గ్రంథాలయంలో వున్నాయట. వాటిని ప్రచురించాలని అసంస్థ నిర్ణయించింది.

ఈ ఉత్తరాల వల్ల మౌలానా జీవితంలోని తొలిరోజులు తెలుస్తాయి. తండ్రిని, సోదరుని, సహచారిని ఎదిరించి మౌలానా వీటిలో మనకు కనిపిస్తారు. సర్‌సయ్యద్ విప్లవశక్తులను మహాన్ ఉద్యమాల ప్రభావంలో అయన విప్లవోన్ముఖులైనారు. పాట్నా మహా నీల నాయకులు శ్రీ యూసఫ్‌రంజాన్‌కు కొన్ని లేఖలు వ్రాశారు. శ్రీ రంజాన్ అయనకు ఆంగ్లాన్ని బోధించేవారు కూడా. ఈ లేఖలను ఆజాద్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా అవిష్కరించాలని ఆ సంస్థ నిర్ణయించింది.

ఇలా వుండగా ఇటీవల వెలుగు చూసిన మౌలానా 'ఇండియా విన్స్ ఫ్రీడమ్' లోని 30రహస్య పుటలలో అయన నెహ్రూను విమర్శించిన విషయం చరిత్రకారులకు ఆశ్చర్యాన్ని కలిగించింది 1937లో ముస్లింలీగ్ సహకారాన్ని నిరాకరించి నెహ్రూ అ సంస్థకు కొత్త ప్రాణం పోశారని. 1946లో 'కేబినెట్ మిషన్' పథకాన్ని పరిరక్షించే అవకాశం కాంగ్రెస్‌కు ఇందని వ్రాశారు. పాకిస్థాన్ సృష్టికి ఆయనే దారి తీశారని మౌలానా విమర్శించారు.

అయితే దేశవిభజనకు నెహ్రూను బాధ్యుడుగా వర్ణించే ఈ పుస్తకపట్ల జామియా మిలియా ఇస్లామియాకు చెందిన ప్రొఫెసర్ ముషీరుల్ హసన్ విస్మయం వ్యక్తం చేశారు.

"అత్యంత క్లిష్టమైన రాజకీయ పరిణామాల కారణంగా దేశం చీలిపోయింది. కొందరు వ్యక్తుల ప్రముఖ పాత్ర పాకిస్థాన్ సృష్టిలో వున్నా వారిని దీనికి బాధ్యులు అనకూడదు" అని అయన అన్నారు. కొన్ని సంఘటనల పరంపరకు వ్యక్తులు బాధ్యులవటం పొరపాటని జాతీయ ఉద్యమాని కి నాయకుడయిన నెహ్రూవంటి వ్యక్తి మౌలానా చేర్కొన్నట్లు మౌంట్‌బాటన్ లేదా అయన భార్య ప్రభావంలో పడిపోయాడనటం అసమంజసమని శ్రీ హసన్ అన్నారు.

నెహ్రూపై మౌలానా అభిప్రాయం అన్ని లోపాలను ఎదిఎస్తైనా 30 ఏళ్ళ పాటు యీ పుటలను రహస్యంగా వుంచాలన్న సలహా ఎవరిచ్చారో కాస్త చాలా మంచి పనిచేశారని. జవహర్లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయానికి చెందిన ప్రొఫెసరీ సవ్యసాచి భట్టాచార్య వాఖ్యానించారు.

1946లో కాంగ్రెస్ అధ్యక్షపదవికి నెహ్రూకు మద్దతు యివ్వటం కన్నా పెద్ద తప్పిదం మరొకటి లేదని దానికిబదులు పటేల్‌కు మద్దతు యిచ్చి వుండే అయన కేబినెట్ మిషన్ పథకాన్ని విజయవంతంగా అమలుచేసి వుండేవాడని తద్వారా దేశ విభజన తప్పేదని మౌలానా అభిప్రాయపడ్డారు. దేశ విభజనవల్ల గాయపడిన జాతీయవాద ముస్లింనాయకుడయిన మౌలానా అలా వ్రాసి వుంటారని వ్యాఖ్యాతల అభిప్రాయం. మైగాయిఅభిప్రాయాలు రహస్యమైనవేమీకావని 1946-47 ప్రాంతంలో అందరూ బహిరంగంగా చర్చించినవేనని ఢిల్లీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ శ్రీ మహమ్మద్ అమీన్ అన్నారు. ఇక వకీల్ కృష్ణమీనన్‌పై మౌలానా వ్యక్తంచేసిన అభిప్రాయాలు కూడా కొత్తవేమీ కావని చరిత్ర అధ్యాపకులు అంటున్నారు.

రష్యాదళాల ఉపసంహరణకు భారత్‌ఓటు

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 6 :

అఫ్ఘనిస్థాన్ నుంచి సోవియట్ సేనలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 నాటికి పైబడాలనన్న పశ్చాదేశాల తీర్మానంలో భారతదేశం మొట్టమొదటి సారి ఏకీభవిస్తూ తీర్మానానికి అనుకూలంగా ఓటు చేసింది.

గత రెండేళ్ళ నుంచి సమితిలో రష్యాసేనలు అఫ్ఘనిస్థాన్‌లో వుండటం విషయంపై వేడెక్కిన చర్చలు జరిగిన భారతదేశం కేవలం పార్టిసిపెంటు వస్తున్నదే తప్ప ఓటింగ్‌లో పాల్గొనేదికాదు.

అఫ్ఘన్ ప్రజలు ఇతరుల జోక్యాలు లేకుండా స్వంత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా బయటి దేశాలవారి జోక్యాన్ని నివారించకోవాలని సమితి సభ్యులు కోరారు.

బంగ్లాలో కూడా రష్దీ నవలపై నిషేధం

ఢాకా, నవంబర్ 6 :

సల్మాన్ రష్దీ రచించిన వివాదాస్పదమైన "శాటనిక్ వర్సెస్" పుస్తకాన్ని బంగ్లాదేశ్ ప్రభుత్వంకూడా నిషేధించింది.

ఆ పుస్తకంపై విమర్శలు ఎక్కువగావచ్చిన కారణాన దానిని 1969 కస్టమ్స్ చట్టంలోని 16వ అధికరణ ద్వారా నిషేధిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. తక్షణమే పుస్తకాన్ని దిగుమతి నిలిపివేయాలని నిషేధించారు.

ప్రతిపాదిత చట్టంపై పునరాలోచన

హ్యూస్టన్, నవంబర్ 6 :

నగరంలోని మహాదాయలందరూ తూనికలు, కొలతలశాఖలో నమోదుగా రిజిస్టర్ చేసుకోవాలని ఉద్దేశించిన చట్టాన్ని రద్దుచేయాలని ప్రభుత్వం పునః పరిశీలిస్తోంది.

తూనికలు, కొలతలు చట్టం 1985 క్రింద ఎలక్ట్రానిక్ తూకపు కొత్త చట్టం అనేక విమర్శలకు గురి కావడం వల్ల లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ రమేష్ కలాంతో, రోడ్ ట్రాన్స్‌పోర్టేషన్ కమిషనర్ శ్రీ జగ్‌ప్రవేశ్‌చంద్ర దీనిని పునః పరిశీలిస్తున్నారు.

కేవలం చిల్లరవర్తకులు ఏదైన క్రొత్తవస్తువు కొన్నా, కొనుగోలుచేస్తున్నా తప్పనిసరిగా నమోదు చేయించాల్సి ఉంటుంది. ఈ క్రొత్త ప్రతిపాదిత చట్టం వల్ల సుమారు 3లక్షలమంది ఈ పరిధిలోకి వస్తారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో బోగస్ రేషన్ కార్డుల ఏరివేత

మహబూబ్‌నగర్, నవంబర్ 6 :

జిల్లాలోవున్న రేషన్ కార్డులను తనిఖీచేసి వాటిలోవున్న బోగస్ కార్డులను రద్దుచేయాలని, క్రొత్తగా రేషన్ కార్డులంకోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే కార్డు ఇచ్చే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ సి. అర్. భాస్కర్.అర్.డి.వో.లనుకోరారు. జిల్లా అహార సంఘ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ.ఎస్.పాల్ ప్రసంగించారు. ఆ కుటుంబ కార్డుల వారికి అన్ని నిత్యావసర వస్తువులను వెంటనే సరఫరా చేయాలని, పప్పుకి బియ్యం కలిగిఅందజేయడంజరుగుతుందనిఅయన హామీఇచ్చారుదీపావళిపండుగసందర్భంగా పప్పు, ఆకుపచ్చ కార్డులు వారందరికి తక్కువ, పామోలిన్ నూనె అదనంగా అందజేస్తామని ఆయన తెలిపారు.

జిల్లా అహార సలహా సంఘం సభ్యులు శ్రీరాములు, శ్రీ ఖలీద్‌అలీ శ్రీమతిరామకృష్ణకుమారిలతోసంయుక్తంగా చేసిన ఒక విజ్ఞప్తిలో జిల్లాలోవున్న చౌక ధరల దుకాణాల్లో ఫాలను భర్తీ చేయాలని, అ దుకాణాల ద్వారా నిత్యావసర వస్తువులను సక్రమంగా సరఫరా చేయాలని కలెక్టర్‌ను కోరారు.

ఈ సమావేశంలో సివిల్ సప్లయ్ కలెక్టర్ శ్రీ రాజేశ్వర్ తివారి, మహబూబ్‌నగర్ అర్.డి.వో శ్రీ ఎ. గోపాలరెడ్డి, అర్.డి.వోలు శ్రీ ఎం. డి. జాన్ హుసేన్, శ్రీ లక్ష్మీనారాయణ, శ్రీ కృష్ణారెడ్డి, శ్రీ అర్. పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్.టి.సి అధికారికి ఆదాయానికి మించిన ఆస్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6 :

రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ డెప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఇంటిపై అవినీతి నిరోధక శాఖ నిబ్బంది జరిపిన దాడులలో ఆయనకు ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు కనుగొన్నారు.

ఈ ఆర్టీసీ అధికారికి చెందిన హైదరాబాద్, ఇతర ప్రదేశాలలో అవినీతి నిరోధక శాఖ నిబ్బంది జరిపిన దాడులలో ఈ అధికారి విజయవాడలో ఒక ఇల్లు కట్టుకొన్నారనీ, రంగారెడ్డి జిల్లారోసు, నెల్లూరు, ఏలూరు, విశాఖపట్టణాలలో 4 ఇళ్ళ స్థలాలను కొనుగోలు చేసినట్లు తేలింది.

ఈ అధికారి పశ్చిమగోదావరి జిల్లాలో 10ఎకరాల వ్యవసాయ భూమిని, మెదక్ జిల్లాలో 5ఎకరాలను కొనుగోలు చేశారు. ఇంతేగాక అయన పెద్ద మొత్తాలను ఫిక్సెడ్ డిపాజిట్లలో చేశారనీ. ఇంటిలో విలువైన వస్తువులు ఉన్నాయని ఈ దాడులలో వెల్లడైంది. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

ఇదిలాఉండగా, విజయవాడ జిల్లా గుర్కిట్ వాణిజ్యపన్నుల చెక్‌పోస్టు వద్ద వాహనాల యజమానులు, రైతులవద్ద నుండి అక్రమంగా లంచాలు వసూలు చేస్తున్నట్లు సమాచారం రావడంతో, అవినీతి నిరోధకశాఖ నిబ్బంది అకస్మిక తనిఖీచేశారు. అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ అధికారి శ్రీ యామన్న వేలిల్లలు వగైరా ఇవ్వడానికి చెక్‌పోస్టులో ప్రైవేటు వ్యక్తులను నియమించినట్లు ఈ తనిఖీలో తేలింది. లెక్కకురాని రు.1,202లు చెక్‌పోస్టులోని అల్మారా నుండి అవినీతి నిరోధకశాఖ నిబ్బంది స్వాధీనం చేసుకున్నారు.

రాంధన్ వైఖరికి కాంగ్రెస్ హర్షం

న్యూఢిల్లీ, నవంబర్ 6 :

జనమోర్చా కన్వీనర్ శ్రీ రామ్‌ధన్ ప్రవర్తన పట్ల ఎంతోమంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ ఎమ్.పి. అయిన రాజు నమునగంలో పార్టీనుండి నిష్క్రమించేశారు. మెయిర్ పార్క్స్, బోర్డ్స్ వ్యవహారాల వల్ల వచ్చిన విభేదాల కారణంగా శ్రీ వి. పి. సింగ్, శ్రీ అరుణ్ నెహ్రూ తదితరులతో సహ సుమారు 15 మంది ఎం. పి. లు పార్టీ వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణల కారణంగా పార్టీ నుండి బహిష్కరించారు. శ్రీ రామ్‌ధన్ బహిష్కరణ కూడా ఈ సమయంలోనే జరిగింది.

జనమోర్చా నేషనల్ కన్వీనరుగా ఉన్న తాయన తమ పార్టీ జనతాదళ్‌లో విలీనం కావడంవల్ల అమ్మలిని వ్యక్తంచేశారు. జనతాదళ్ వివిధ కులవర్గాల కూటమిగా తయారయిందని శ్రీరామ్‌ధన్ విమర్శించారు. నిమ్నవర్గాల వారికి ఆ పార్టీలో స్థానం ఎక్కడుందని అయన ఒకసారి ప్రశ్నించడం జరిగింది.

సమాజవాది జనతాదళ్ అగ్రవర్ణ కూటమిగా తయారయిందని దీనిలో కాంగ్రెస్ (ఎస్) చేరడం పోవడమే కాక సమాజ్ వాది అనే పదం కూడా లేకపోయిందని అయన అన్నారు.

1977లో జనతా ఏర్పడడానికి దీనికి ఏమాత్రం పోలిక లేదని భారతీయ జనతాపార్టీ కూడా రంకూటమిలో చేరలేదని శ్రీ రామ్‌ధన్ తెలిపారు.

జనతాదళ్‌లో చేరదలచిన వారు చేరవచ్చని మిగిలిన జనమోర్చా బాధుమా త్రం జనమోర్చా వలంటీర్లుగా ఉంటారని తాను జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ వి. పి. సింగ్‌కు స్పష్టం చేసినట్లు అయన చెప్పారు.

పైలట్‌లారా! పారాహుషార్!

బొంబాయి, నవంబర్ 6 :

ఎయిర్‌ఇండియా సంస్థ గతవారం రోజులుగా తమ ఉద్యోగం పట్ల కలవరంగా వ్యవహరిస్తూ ప్రమాదాలను నివారించడంలో గట్టిపట్టు జరుపుతున్నామని ప్రజలకు చెప్పదలచినట్లు కనపడుతోంది. "పర్స్-టు-పర్సన్" అనే ఉద్యమాన్ని ప్రారంభించింది.

బొంబాయికి చెందిన ఒక ఎయిర్ ఇండియా ఉద్యోగి సమయానికి డ్యూటీలోకి రాకపోవడంతో విమానం చేశారు. ట్రాన్సిట్‌లో ఒకపైలట్ విమానాన్ని నడపడానికి ఒప్పుకోగా, కొద్దిగా అవలవున్న పట్టికమీద నిలిపిన కారణాన అతడిని తీవ్రమాటలు చేసి కోర్టుమార్షల్ చేశారు. బదిలీపైన తనకయిన రు.65 లక్షలను రు.265గా మార్చి మోసం చేశాడన్న దాన్నాన కేరళకుట్టి విచారిస్తున్నారు. మరో 15మంది అనారోగ్య కారణంగా సెలవు పెట్టి వుండగా, వారిలో ఎనిమిదిమంది అనారోగ్యంగా వున్నారో విచారించడం కేవలం 8మంది మాత్రమే వున్నారు. మిగతా వారికి "సుమారు" అనుభవం.

మెదడువాపు వ్యాధికి బాలిక బలి

మహబూబ్‌నగర్, నవంబర్ 6 :

పట్టణంలో మెదడువాపు వ్యాధి సోకి మూడున్నర సంవత్సరాల పాప మరణించింది.

మాజీ కౌన్సిలర్ శ్రీ మహమ్మద్ పాషకు ఈ వ్యాధిసోకి మరణించింది. నగరంమొత్తం దెత్తారెందరంతో పేరుకు పోవడంవంటి ఈవ్యాధిని కొన్ని వగా వ్యాపించిందని నగరవాసులు లబోదిబ్బంటున్నారు. మున్సిపాలిటీ వారు వెంటనే చర్యలు తీసుకోకపోయిన పక్షంలోనే ఈ వ్యాధినుండి ప్రజలుగట్టెక్కగలరని అంటున్నారు.

కెనరాబాంకు ఓయ్యాలాలలో తొలిసారిగా ప్రవేశపెట్టిన క్రెడిట్ కార్డులను రైతులకు పంపిణీచేస్తున్న నల్లగొండ జిల్లాకలెక్టర్ శ్రీ కె. నరసయ్యారి పేదిరపై బాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ కె. ఎస్. రావు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ గిరిధర్‌రావు.

కాంగ్రెస్ (ఐ) ఎం. యల్. ఎ. పై హత్య కేసు

బైహార్, నవంబర్ 6 :

భరత్‌పూర్ జిల్లా కాంగ్రెస్ (ఐ) ఎంయల్ఏ శ్రీ బ్రిజేందర్‌సింగ్ తన కుటుంబంలోని అడ శిశువును హత్య చేస్తున్నారన్న నేరంపై కేసు నమోదు చేశారు.

తల్లి గర్భంలోవున్న ఆడశిశువులను, అడశిశువు పుట్టినవెంటనే హత్య చేయడం వంటివి రాజస్థాన్‌లో ఇటీవలి కాలంలో ఎక్కువయినాయి. ఆ రాష్ట్ర ప్రభుత్వం, నేరపరిశోధనలకు డిజి శ్రీ డి. యల్. జోషిని కేసు పూర్వాపరాలను విచారించేందుకై నియమించింది

పత్రికలు నిర్భయంగా పనిచేయాలి: గోమాంగో

బొంబాయి, నవంబర్ 6 :

వార్తాపత్రికలలో స్వేచ్ఛాయిత, భయరహితమైన వార్త ప్రచురణ వుండాలని కేంద్ర రక్షణమంత్రి కేష్టన్ సహాయ మంత్రి శ్రీగిరిధర్ గోమాంగో అన్నారు.

"టైమ్స్ ఆఫ్ ఇండియా" 150వ వార్షికోత్సవ సందర్భంగా తపాలాశాఖ ప్రచురించిన ప్రత్యేక స్టాంపును అయన గురువారంనాడు విడుదల చేశారు. ఈసందర్భంలో ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో వివిధవర్గాలు, అభిప్రాయాలు మధ్య సమన్వయతను సాధించాలని. పత్రికా రంగం నూతన సంప్రదాయాలు నెలకొల్పాలని శ్రీగోమాంగో అన్నారు. సంస్థ చైర్మన్ శ్రీలక్ష్మీకైన్, ఎం.పి. శ్రీసునీల్‌దత్ పలువురు యీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మత్తులకు రు 25 కోట్ల రుణం

వాషింగ్టన్, నవంబర్ 6 :

కోహార్, మహారాష్ట్ర, రాజస్థాన్, యు.పి.లలో రహదార్ల స్థాయి పెంచడానికి మరమ్మత్తులకు గాను ప్రపంచ బాంకు భారత్‌కు 25 కోట్ల డాలర్ల రుణం మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం 45 కోట్ల డెంబు గల డాలర్లు. ప్రపంచ బాంకు 17కోట్ల డాలర్లు రుణంగాను, 8 కోట్ల డాలర్లు ఐ.డి.ఎ నుంచి రాయితీలపై యిచ్చే రుణంగాను వెచ్చిస్తుంది.

బాంకులో రోడ్డు రవాణా శీఘ్రంగా విస్తరిస్తున్నది. అయినా రహదార్ల పరిస్థితి బాగుంటలేదు. నిర్వహణ కూడా సరిగాలేదని ప్రపంచ బాంకు తమ ప్రకటనలో తెలిపింది.

బాంకు మంజూరు చేసిన నిధుల నుంచి రహదార్ల నిర్వహణ, ట్రాఫిక్ భద్రతా కార్యక్రమాలు, శిక్షణ, సలహా పూర్వకసేవలు నిమిత్తం పౌర సామగ్రికి పెట్టుబడి లభిస్తుంది. కీలక ప్రభుత్వ సెక్టర్ రెపాసిటీని పటిష్టం చేయడానికి యీ పెట్టుబడి దోహదం చేస్తుంది.

ట్రక్‌కు ప్రమాదం : 9మంది మృతి

దాసుర్, నవంబర్ 6 :

ఇక్కడకు 226 కి.లో మీటర్ల దూరంలోవున్న బోర్‌గావ్ గ్రామంవద్ద ఇసుకను రవాణాచేస్తున్న ట్రక్ ఒకటి తిరగబడి ఒక కారులో ఏరి పోవడంలో ఇద్దరు మహిళలు, ఇద్దరు పిల్లలుసహా మొత్తం రెండుమంది మరణించారు. 12మంది గాయపడ్డారు.

సోనేరు పరిధిలోనున్న ప్రమాదం జరిగే సంగతి మాదకుని తిరిగి వస్తున్న సుమారు 20మంది ఇంటికి చేరుకోవడానికి ట్రక్కు ఎక్కినట్లు తెలుస్తోంది. వారిలోను ప్రమాదస్థలానికి వెళ్ళి మృతదేహాలను స్వాధీనంచేసుకున్నారు. గాయపడ్డవారిని హాస్పిటల్‌లో చేర్చారు.

తమిళనాడుకు ఐరోపా ఆర్థిక సహాయం

బ్రసెల్స్, నవంబర్ 6 :

తమిళనాడులో సీటిపారుదల ప్రాజెక్టులకోసం ఐరోపా ఆర్థిక సమాజ సంస్థ రూ 24.5 కోట్లను అందజేయనున్నట్లు ఐరోపా కమిషన్ యూనిట్ తెలిపింది.

అదనపు దిగుబడులు సాధించడానికి ఉపయోగపడే నీటిపారుదల, పంటకాలువల నిర్మాణం, మరమ్మత్తులు ఈ మొత్తాన్ని వినియోగిస్తారు.

టెలిఫోన్ పెళ్ళి

హైఫా (ఇజ్రాయిల్)
నవంబర్ 6 :

మూడు సంవత్సరాల పాటు ప్రేయసిని పెళ్ళి చేసుకోడానికై సెలవుండి ఇంక లాభలేక టెలిఫోన్ ద్వారా పెళ్ళి చేసుకొన్నాడో ప్రియుడు.

అమెరికా నివాసుడైన శ్రీ రోబర్ట్ జె. స్మిత్ ఇక్కడ నుండి అమెరికాలోని పర్డీనియాలో తన్న త

ఒరులేయవి యొనరించిన పరోపకార మిదియనుచు మనంబునకు దోచునటుల సేయుటకు పరోపకారము సేయుట ధర్మవిధుల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలింకశంభుప్రసాద్
సంపాదకుడు : 1938–1972

సినిమా-సినిమా



కోరిక

డెబ్బ వచ్చే సినిమాలు సమాజానికి పనికి వచ్చేవిగా కాకుండా యువతను రెచ్చగొట్టే విధంగా వుంటున్నాయి. ఈనాడు ఎక్కువ చిత్రములో వర్షములో తడిసిన దృశ్యములు, శోభనపు గదులు, నగ్న దృశ్యములు, రోషిడీలు, మానభంగాలు నున్నగు దృశ్యములతో సామాజికులకు, యువకులకు హానికరంగాను తీస్తున్నారు

■ పి. అశోక్‌కుమార్

మార్పురావాలి

ఈనాటి సినిమాలు ఎలా తీయబడుతున్నాయి అంటే "సెక్స్"గానూ, అసహజంగాను, ఆసందర్భంగానువస్తున్నాయి మానవునికి వినోదం కలిగించు ఏకైక సాధనం "సినిమా". ఇప్పుడు ఏచిత్రములు చూసినా చెంపుమైట్స్, క్లబ్ డాన్స్‌గీతాలు ఉంటున్నాయి. నేటిచిత్రాలకు కళాత్మకమందుల తయారీకి తేడాలేదు.

కేవలం కమర్షియల్ చిత్రాలుకాక వినోద, విజ్ఞానాత్మక చిత్రాలు ఉండాలని కోరుచున్నాను.

ఎజల్లెడ శ్రీనివాసగౌడ్



తృతీయాధ్యాయము (పౌష పర్వము)

[గత సంచిక తరువాయి]

గద్య — స ఏవముక్త ఉపాధ్యాయం ప్రత్యువాచ భోశేనం విదామి యమిమే వత్సా మాత్యాణాం స్తనాన్ పిబన్త ఉద్గిరన్తః॥ 48

భా : అట్లు ప్రశ్నింపగా నుపమన్యుడు గురువున కిట్లు సమాధానమిచ్చెను. వత్సలారా! మీరు దూడలు పాలకు తల్లుల పాలు త్రాగునప్పుడు బయటపెదవులు నుడుగు త్రాగకోపించుచున్నానని పలికెను.

గద్య — ఏవముపాధ్యాయః ప్రత్యువాచ ఏతేత్వదనుక మ్పయా గుణవన్తో వత్సాః ప్రభూతతరంధేన ముద్గిరన్తః॥ తదేషా మపి వత్సానాం వృత్తిర్యథోపరోధకరోప్యేవం వర్తమానః॥ శ్రేయసస్తవ భవాన్ సమ్పాదు మర్హతీతి॥ సతథేతి ప్రతిశ్రుత్య పునరభ్యగచ్ఛత్॥ 49

భా : ఉపమన్యుడు ఉపాధ్యాయుడిట్లు సమాధానమిచ్చెను. ఈ దూడలు మిగుల సద్గుణములు కలవి కావున నీయందు దయతో ఎక్కువ నుడుగును విడుచుచున్నవి. నీవా నుడుగు త్రాగుట వలన దూడలకు కడుపు నిండకుండ నిరోధించుచున్నావు. కావున నీవాపుల పాలు నుడుగు కూడ త్రాగరాదు అని గురువు పలికిన పలుకులు ఉపమన్యు డట్లేయని యంగీకరించి మరల అవులను చాటుటకేగెను.

గద్య — తతః ప్రతిషిద్ధో భైక్ష్యం నాశ్నాతి సహస్యవ్యచరత॥ సయోనసి జతే ఫేనం నోపయుంక్తే॥ సకదాచి దరణ్యే ఘోరార్తోర్క మ్పద్యస్యధశయత్ .50

భా : ఈ విధముగా గురువుచే నిషేధింపబడినవాడై యుపమన్యుడు భిక్షాన్నమును తినుటలేదు, రెండవసారి భిక్షమెత్తుటలేదు. పాలు త్రాగుట లేదు. చివరకు నుడుగుకూడ నుపయోగించుటలేదు, ఒకనాడుపమన్యు డరణ్యములో సంచరించుచు ఆకలికి తాళలేక జిల్లేడాకులు తినెను.

గద్య — పత్రైరర్క పత్రైర్ కృతిభిః జీర్ణకటుదూషై స్తీక్ష్ణ విషాక్షై ర్భక్షయ్యుపహతోర్ధో ఽన్ధ ఏవ॥ తతస్యాన్ధో విషం క్రమ్యమాణః కూపే పపాత 51

భా : జిల్లేడాకులు కారము ఉప్పన వగరు కలిగి పేడి పుట్టించును. అని జీర్ణమగునప్పుడు కడుపులో మంట పుట్టును. అట్టి జిల్లేడాకులు తినుటవలన ఉపమన్యుని కన్నులలోని జ్యోతి నశించినది. అతడంధుడయ్యెను. అట్లంధుడైనను అత డిటునటు తిరుగుట మానలేదు. అట్లు తిరిగి వాడొక నూతిలో పడిపోయెను.

గద్య — అథతస్మిన్న నాగచ్ఛతి సూర్యే చాస్తం గతవతి ఉపాధ్యాయః శిష్యా నపృచ్ఛత్॥ నాయాస్యత్యపమన్యుస్త ఇతిచర్చనంగతోగా రక్షితమితి॥ 52

భా : సూర్యాస్తమయమైనను ఉపమన్యు డింటికి రాలేదు. అంత గురువు శిష్యులను నిలిచి "ఉపమన్యుడేల రాలేదు?" అని యడిగెను. శిష్యులు గురువును చూచి అయ్యా! ఉపమన్యు డావులను కాచుట కడవికేగెనని పలికిరి.

[సశేషం]

సూక్తిముక్తావళి

ఆ నృశంస్యం పరోధర్మః (భారతం)

క్రూరత్వం చూపకపోవడమే ఉత్తమోత్తమమయిన ధర్మం; దయగలిగి ఉండడమే ధర్మం అని భావించవచ్చు.

అంతర్జాతీయ రోటరీ ఉద్యమం

మానవసేవకి అంకితమైన అంతర్జాతీయ రోటరీ ఉద్యమం చరిత్ర, ఆశయాలు, సాధించిన విజయాలు ఆసక్తికరంగా వుంటాయి. ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా వున్న రోటేరియన్ సంఖ్య ఒక మిలియన్ పై బడింది. మొత్తం క్లబ్‌ల సంఖ్య సుమారు 28,000. వీటిని 425 రోటరీ జిల్లాలుగా విభజించారు. ఇవి 161 దేశాలలో వ్యాపించి వున్నాయి. ఇటీవలి కాలంవరకు స్త్రీలను రోటరీ క్లబ్ సభ్యులుగా చేర్చుకునేవారు కాదు.

అసలు ఈ రోటరీ ఉద్యమం చరిత్ర 1905లో ప్రారంభమయింది అప్పుడే చికాగోలో పాల్ హారిస్ అనే న్యాయవాది తన ముగ్గురు మిత్రులతో కలిసి ఒక క్లబ్ స్థాపించారు. వీరు ఒక్కొక్కసారి ఒకరి ఇంట్లో కలవాలని వంతులవారీగా నిర్ణయించుకోవడం వల్ల దీనికి రోటరీక్లబ్ అని పేరు పెట్టారు. వీరి ముఖ్య లక్ష్యాలు : వ్యాపారానికి ప్రాతిపదికగా సేవా ధర్మాన్ని అభివృద్ధి పరచటం, సభ్యులలో సహవాసాన్ని పెంపొందించడం, అంతర్జాతీయ శాంతిని ప్రోత్సహించడం. ఇతరులను గురించి పట్టించుకోవడం సేవకు ప్రాతిపదికగా భావించబడింది. ఇతరులకు సహాయపడటంలో ఇది వ్యక్తమవుతుంది. వీరి ఆదర్శాలు రెండు : స్వార్థంకన్న సేవమిన్న ; ఎక్కువ సేవచేసిన వాడే ఎక్కువ లాభం పొందుతాడు. ఈనాటికి ఇవే లక్ష్యాలు, ఇవే ఆదర్శాలు వీరిని నడిపిస్తున్నాయి.

రోటరీ ఉద్యమం అనతి కాలంలోనే వేగం పుంజుకుంది. 1912 నాటికి అది అంతర్జాతీయ స్థాయికి చేరుకుంది.

1974 నుంచి ఈనాటివరకు రోటరీ ఫౌండేషన్ దానధర్మాలకోసం, విద్యా కార్యక్రమాల కోసం ప్రపంచవ్యాప్తంగా 145 మిలియన్ డాలర్ల పైనే ఖర్చు పెట్టింది. ప్రస్తుతం సాలీనా ఈ సంస్థ ఆధ్వర్యంలో సుమారు పెయ్యిమంది యువతీ యువకులు ప్రపంచంలో అన్ని ప్రాంతాలనుంచి ఇతర దేశాలలో శిక్షణపొందుతున్నారు.

ఈ సంస్థవారు ప్రధానంగా శిశు వ్యాధుల మీద తమ దృష్టిని కేంద్రీకరించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలోనే సాలీనా 3.4 మిలియన్ మంది శిశువులను పొట్టన పెట్టుకుంటున్న కింది అరు వ్యాధులమీద 1979 నుంచి రోటరీసంస్థవారు దండయాత్ర సలుపుతున్నారు. పోలియో, అటలస్సు, గొంతువాపు, క్షయ, దనుర్వాతం, కోరింతదగ్గు. 1955లో జరిగిన వారి అంతర్జాతీయ సమావేశంలో రోటరీ ఇంటర్నేషనల్‌వారు తమ సంస్థ శత వర్షంతి సంవత్సరం— అంటే 2005—నాటికి ప్రపంచంలో పోలియోవ్యాధిని రూపు మాపాలని కంకణం కట్టారు. 1985 అక్టోబర్‌లో బక్కరాజ్యసమితి 40వ వార్షికోత్సవం సందర్భంగా 1990 నాటికి శిశువులకు టీకాలు చేసే కార్యక్రమం పూర్తిచేయాలనే లక్ష్యసాధనకు ఆనేకదేశాలు తమ ఆర్థిక సహాయాన్ని ప్రకటించినప్పుడు రోటరీవారు 120 మిలియన్ డాలర్లు వాగ్దానం చేసారు. ఈ మొత్తం ఏ ఒక్కదేశం ప్రకటించిన దానికన్నా ఎక్కువ. బక్కరాజ్యసమితిగుర్తింపు పొందిన ఆరు ప్రభుత్వేతర సంస్థలలో రోటరీ ఒకటి.

భారతదేశంలో రోటరీ ఉద్యమాన్ని 1919లో ప్రారంభించారు. 1930లో దీనికి అంతర్జాతీయస్థాయి లభించింది. 1962–63లో రోటరీ ఇంటర్నేషనల్ అధ్యక్షపదవిని అలంకరించిన నితిన్ చంద్రహరి ఈ పదవికి ఎన్నికైన మొదటి ఆసియావారి. ఈనాడు మనదేశంలో 1,100 రోటరీక్లబ్‌లున్నాయి. 50,800 మంది సభ్యులున్నారు. రోటరీ క్లబ్‌లసంఖ్య పరంగా మనదేశం ప్రపంచంలో నాలుగోస్థానంలో వుంది.

డాక్టర్ ఆర్.ఎల్.ఎస్.శాస్త్రి

దేవినేనిఉషా సీరియల్



[గత సంచిక తరువాయి]

79 "అవును శేఖర్. నేనే ఎక్కడైనా అయితే మన ఉనికికి ప్రమాదం అందులో నేను కట్టబోయే ఇంట్లో అడుగున ఒక రూమ్ కట్టిస్తాను. అందులో మనం ప్రెస్ పెడదాం. దానికి నీ సహకారం కావాలి. నువ్వు మాతోపాటుగా నిండుతనాని మాట ఇస్తేనే నేను నా ప్లాన్ అమలుపరుస్తాను. అంతా నీ ఇష్టం" నిర్ణయం అంతా శేఖర్‌ది వదిలేసాడు. శేఖర్ వయసులో రంగనాథ్‌కంటే చిన్నవాడు. అందుకే రంగనాథ్ పనులన్నీ శేఖర్‌ని ఏకవచనంతో సంబోధిస్తాడు.

అందుకు శేఖర్ కోపగించుకోడు. రంగనాథ్ అంటే అతనికి ఎంతో అభిమానం. శేఖర్ అరోజంతా రంగనాథ్ ప్రణాళిక గురించి ఆలోచించాడు. రంగనాథ్‌కు ఏ సాయం చేసినా అతను తనకు అతనికి వచ్చే లాభంలో పర్సంటేజీ ఇస్తాడు. అందుకే రంగనాథ్‌లో చేరుటకు కంపోజిటర్ నిర్ణయించుకున్నాడు శేఖర్. తన ఆమోదం అతనితో తెలిపాడు.

రంగనాథ్ అట్టహాసంగా భవన నిర్మాణం ప్రారంభించాడు. ఒక రూమ్ తన పడకగదిగా నిర్ణయించుకుని అందులో భూగర్భ గది నిర్మింపచేసాడు. అందుకు పనివాళ్ళకు బహుమానంగా చాలా సొమ్ము ముట్టచెప్పాడు.

జపాన్‌నుండి వచ్చిన ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్న స్వామి, ప్రసాద్, లాల్, కమల్‌లతో తన ప్లాన్ చెప్పాడు. వాళ్ళ సాయం కోరాడు. వాళ్ళు అంగీకరించారు. ఆ ప్రెస్ పని అంతా జాగ్రత్త చూసుకుంటామని మిమన్, క్లాల్‌లా అవన్నీ రంగనాథ్‌ను తెప్పించమని చెప్పాడు. రంగనాథ్ సంతోషంతో ముగిసిపోయాడు.

అరు నెలలు తిరిగేసరికి అతని నూతనభవనం అన్ని హంగుంతో సర్వాంగసుందరంగా తయారయింది. అతని పడకగదిలోని సొరంగ గది గురించి ఇంట్లో వాళ్ళకు కూడా తెలియనివ్వకుండా దాచిపెట్టాడు. మిమన్స్ అందులో చేర్చిన తరువాతనే ఆ ఇంట్లో వేడుకగా గృహప్రవేశం చేసాడు.

కమల్, ప్రసాద్, లాల్, స్వామి ఆ ప్రెస్‌లోకి వచ్చారు. వాళ్ళతో మొదటిసారిగా రెండు రూపాయల నోట్లు అచ్చేయించాడు. వాటిని జనంలోకి పంపాడు. ఎవరూ వాటి తేడా గమనించలేదు. ద్యాంకుల్లోకూడా అవి వట్టబడలేదు. ఇనుమడించిన ఉత్సాహంతో ఈసారి మళ్ళీ చేసాడు. వాటిని మార్చడానికి ఏజెంట్‌లను ఏర్పరచుకున్నాడు.

ప్రెస్‌లోనే అన్నదుగురికి అన్ని సౌకర్యాలూ ముందే ఏర్పరచాడు. వాళ్ళు ఎక్కువగా బైటకు రారు. వాళ్ళకు ఆ అవసరం అంతగా లేదు. పనిలేనప్పుడు మాత్రం వాళ్ళు బైటకు వచ్చేది స్వేచ్ఛావిహారం గడుపుతారు. పని ఉన్నంత కాలం భూగర్భంలోని ప్రెస్‌లోనే గడిపేస్తారు.

రంగనాథ్ కొడుకులు యుక్త వయస్కులు అయ్యారు. రంగనాథ్ వాళ్ళకు వివాహాలు జరిపించి అప్పటికే దొంగనోట్ల మూంగా తను అర్జించిన ఫ్యాక్టరీలు అప్పగించాడు. తండ్రి పైండ్—అంతా టీవీకి వచ్చింది. అతనిలో ఉత్సాహాన్ని గ్రహించి తన ప్రెస్ వ్యవహారం టీవీకి చూపించాడు. టీవీ తండ్రి వ్యాపారాల్లో తర్వాతనే అల్లుడయిపోయాడు. రంగనాథ్‌కు కొత్త విభ్రాంతి పొరికింది.

దొంగనోట్లు గురించి ఎవరికైనా అనుమానం వచ్చి పోలీసుకంప్లయింట్ పెట్టకు తెలియచేసిన శేఖర్‌కు ఆ విషయం వెంటనే తెలిసిపోయేది. అతను రంగనాథ్‌లో చెప్పేవాడు. అప్పటికే రంగనాథ్ చాలామంది అనుచరులను ఏర్పరచుకున్నాడు. వాళ్ళు శేఖర్ చెప్పిన వ్యక్తిని వెదికి అతన్ని అంతం చేసేవాళ్ళు. అలా తన వృత్తికి ఎవరు అడ్డు వచ్చినా సహించేవాళ్ళు కాదు. ఆ వ్యక్తికి ఆరోజుతో అయుష్షు మూడేది. ఇలా రంగనాథ్ తన దొంగనోట్ల వ్యాపారంకోసం ఎన్నో హత్యలు చేయించాడు. అని బైటకు రాకుండా శేఖర్ ఎక్కడికక్కడ కేసులు క్లోజ్ చేయించేవాడు.

అలా పదిహేను సంవత్సరాలనుండీ రంగనాథ్ దొంగనోట్ల వ్యాపారం నిరాటంకంగా సాగిపోతూంది.

* * *

రంగనాథ్ ప్రెస్‌లోకి అడుగుపెట్టేసరికి స్వామి, ప్రసాద్, కమల్, లాల్ చిఱునవ్వుతో పలకరించారు.

మళ్ళీ కొత్త ముద్రణ మొదలుపెట్టమని చెప్పాడు. వాళ్ళు సరేనన్నారు. కాగితాలపీ తెప్పించమని చెప్పాడు. వాళ్ళకు కావాల్సినవి అన్నీ తెప్పిస్తానని చెప్పి తన గదిలోకి వచ్చేసాడు. డోర్ అగకుండా మోగులోంచి, డోర్ తీసాడు. అవతల కంటం చెప్పింది ఏనటంలో డోర్ బార్టనట్టుగా పిర్ అయ్యాడు— అతని గుండె ఆగినంత పని అయింది. బైటగా గుండెదెప్పి వచ్చింది. డోర్ వదిలేసి బాథరూం పోఫారో వారిపోయాడు. తలుపులు లోపలుండి బిగించాడు. ఆ యన పడే బాధ ఎవరికీ తెలియదు.

కాసేపటికి అయనకు స్పృహ వచ్చింది. తన పరిస్థితి అర్థం అయింది. టక టకా బైటనుండి తలుపులు దాదుతున్నాడు. ఎవరు వచ్చారో రంగనాథ్‌కు అర్థం అయిపోయింది. మొహం తెల్లగా పారిపోయింది. అవతల నుండి మరుపటి తలుపులు బద్దలు కొడుతున్నాడు. రంగనాథ్ లేచి వెళ్ళి తలుపులతీసే ప్రయత్నం చేయలేదు, డ్రాయర్ సొరుగులోని పిస్టల్ తీసాడు. తన కణతలకు గురిపెట్టుకుని ట్రిగ్గర్ నొక్కాడు. గుండు అతని కణతలను బద్దలు చేస్తూ అంత కోటీశ్వరుడినీ నిలువునా నేల కూల్చింది.

వదిలేలుతున్న రావణాసురుడిలా మృత్యువుండి తప్పించుకోలేకపోయాడు. ఒక్కసారి ఉన్న రంగనాథ్ ఎంత !

తలుపులు బద్దలు కొట్టి గదిలోకి ప్రవేశించిన పోలీసు ఉన్నతాధికారులు, కలెక్టర్, ప్రధాన కార్యదర్శి పద్మాభి, రాజేష్ ఆ ఇంట్లో పడ్డారు రంగనాథ్‌ను చూసి ఆశ్చర్యపోయారు.

"పాపం పండింది, అందుకే ఆత్మహత్య చేసుకున్నాడు" అన్నాడు డి.ఐ.జి గారు.

అందరూ అతని ఆత్మశాంతి కోసం దోషులుతీసి తలవంచుకుని నిలబడ్డారు. కౌసల్యా, ఆమె కోడళ్ళు రంగనాథ్ శవంమీదపడి పెద్దగా ఏడుస్తున్నారు.

ఆ ఇంటి నౌకర్లకు పోలీసులు ఎందుకు వచ్చారో, బాబుగారు ఎందుకు అల్మహత్య చేసుకున్నారో అర్థంకాక అయోమయంగా ఉన్నారు.

పోలీసు బంగాం అంతా గదంతా గోడకున్న అల్మారా ప్రక్కకు నెట్టి మెట్లు దిగి ప్రింటింగ్ ప్రెస్‌లోకి నడిచారు. అక్కడ క్లాల్, కొన్ని ఫోటోలు, స్వామి, ప్రసాద్, లాల్, కమలు ఉన్నారు. వాళ్ళ నలుగురినీ అరెస్టు చేసారు. అక్కడున్న ఆధారాలన్నీ తీసుకు పైకి వచ్చారు. రుజువులో మునిగిపోయున్న ఆసామాన్లు పోలీసులు అందులోకి వెళ్ళటం ప్రారంభించలేదు కానీ నౌకర్లంతా అది గమనించి ఆశ్చర్యపోయారు. తమకు తెలియకుండా తమ యజమాని గదిలో రహస్యమైన గది ఉన్నందుకు. ఆ గదిలోకి ఎవరూ దిగడానికి వీలులేకుండా భూగర్భగదికి తాళం వేసి ఇవ్వడు పోలీసులను కాపలాపెట్టాడు.

చైతన్య వచ్చాడు, తండ్రి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో అతనికి అర్థం కాలేదు. టీవీకోసం క్షణం పోస్ చేశాడు. అక్కడా పోలీసులే పనికారు. క్లబ్‌మీద దాడిచేసి పోలీసులు దాన్ని మూసేసారు. టీవీకోసం అరెస్టు చేశారు. ఇదంతా ఎలా జరిగిందో అతనికి అనూహ్యంగా ఉంది. శేఖర్ కోసం ఫోన్ చేసాడు. శేఖర్ కూడా పోలీస్ కస్టడీలోనే ఉన్నాడు. చైతన్య గుండె దడదడలాడిపోయింది. శేఖరే కస్టడీలో ఉంటే ఇక తమ గతేమిటో! అటువంటి ఎన్నో సమస్యలు తులుపునా పరిష్కారం చేయగలవాడే తెలివిగలవాడ్రా ఇంతమందిని ఈలా గమనాల వలయం లోకి నెట్టేసి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు. కష్టతోకో, ప్రింటింగ్ ప్రెస్ తోనూ సంబంధంలేని చైతన్యను తప్ప రంగనాథ్ మనుష్యులు అందరినీ అరెస్ట్ చేశారు.

రంగనాథ్ చావుకు నగరం అంతా అట్టుడికిస్థట్టు ఉడికిపోయింది. బందు మిత్రులంతా నిర్ఘాంతపోయారు. పట్టపగలేనుగులాటి రంగనాథ్ కాల్చుకుని చచ్చిపోయాడు. చేసిన నేరాలు బైటకు వచ్చాయని శిక్ష అనుభవించాల్సి వస్తుందని భయపడ్డాడు అనుకున్నారు. పేపర్లనిండా ఆ సాయంత్రం ఎడిషన్‌లో రంగనాథ్ చరిత్ర అంతా పొరోలతో సహా ప్రచురించారు.

రంగనాథ్ శవంచూడటానికి ఎంతోమంది వస్తున్నారు. పోలీసులు వాళ్ళను అదుపు చేయలేకపోతున్నారు. శవదహనానికి అతని దుష్టులకాదుకు టీవీ రానిచే శవాన్ని కప్పాలని అని రంగనాథ్ భార్య పట్టుపట్టింది.

భర్త ఇన్ని కిరాతకాలు చేసి ఈ డబ్బంతా సంపాదించాడంటే ఆమె నమ్మలేకుండా పోతోంది. 'ఎంత మెత్తగా వుండేవాడు, ఆయన గదిలో ఆ దొంగనోట్ల ప్రెస్ లేకపోతే అసలు నమ్మేదే కాదు.

టీవీ భార్య దూరగాడు పోయినందుకే కాదు భర్తవెళ్ళి జైల్లో కూర్చున్నందుకు కూడా ఏడవాల్సి వచ్చింది.

చైతన్య తమ్ముడి బెయిల్‌కోసం చాలా ప్రయత్నించాడు. ఆ రాత్రంతా ఈ కేస్‌లో నిందితులకు ఎవరికీ బెయిల్ ఇవ్వమని నిష్ఠురంచుకొని కూర్చున్నాడు పోలీస్ అధికారుడు.

శేఖర్ పని రెండిటికీ చెడ్డ రేవడిలా అయింది. ఇటు ఉద్యోగానికే ప్రమాదం వచ్చింది. అటు అసలు నేరస్థుడు తన నేరాలు తను అంగీకరించి తానుందరికీ శిక్ష తప్పించాల్సిన రంగనాథ్ ఆత్మహత్య చేసుకున్నాడు. రంగనాథ్ తదుపరి స్థానం ఆ మేరలో శేఖర్‌దే. అందుకే అతను భయంతో వణికిపోతున్నాడు. తనకింద పనిచేసిన ఉద్యోగులే తనని జైల్‌లో పేనినందుకు అవమానంతో క్రుంగిపోయున్నాడు. రంగనాథ్ పార్టనర్స్‌ను కూడా అరెస్టు చేసాడు.

* * *

తెల్లారిపోయింది. రంగనాథ్ ప్రాణాలుపోయి అప్పటికే రెండోరోజు. అతని శవాన్ని మాత్రం ఇంకా లేపలేదు. టీవీకోసం పోలీసులు వచ్చలేదు.

దొంగనోట్లు అచ్చేసేవి, హత్యలు చేసి కోట్లు కూడబెట్టారు. ఆ కోట్లలో ఒక్క పైసాకూడా అతని ప్రాణాన్ని కాపాడలేకపోయింది. ఒక్క రూపాయి కూడా అయిన్‌లో నానిపోతున్న అతని శవాన్ని కాల్చలేకపోయింది. అతను తుప్పలు తెప్పలుగా ప్రింట్ చేయించిన పంపడూపాయం నోట్లలో ఒక్క నోటైనా అతని శవాన్ని కాల్చి అతని ఆత్మకు శాంతిని ఇవ్వలేకపోయింది. అతని గురించి వింటున్న ప్రతి ఒక్కరికీ దడ్డ జీవితం వాడు. జీవించడానికి డబ్బు అవసరం దానికోసం రంగనాథ్‌లా ఇన్ని పాపాలు చేయనవసరంలేదు అన్న వైరాగ్యం, కలుగుతోంది.

[సంకాపుంది]

డాక్టర్ ⊕ కబుర్లు

జీర్ణమండల రోగాలకి ఆహార విధానాలు

గత ఒక సంవత్సరంగా జీర్ణమండలంలో సామాన్యంగా కనబడే రోగాలను గురించి వాటి చికిత్సా విధానాలను గురించి తెలియజేస్తూ వచ్చాను. ఈ శీర్షికను ప్రచురితం కనబడేవారు. ప్రతిరోగంలోనూ ఆహార విధానాలు చాలా ముఖ్యం అని గమనించేఉంటారు. జీర్ణమండల నిర్మాణం ఆహారంతోనే పనిఉన్న అమర్చు కాబట్టి ఈ విషయమ్లో కొన్ని రోగాల దృష్ట్యా ప్రత్యేక శ్రద్ధ అవసరం అవుతుంది.

అజీర్తి

అజీర్తి రోగంకి తేలికగా జీర్ణమయ్యే ఆహారం ఇవ్వటం ముఖ్యం. వేపుడువస్తువులు పేకరీలో చేసిన వస్తువులు, మాంసం, ఉడకబెట్టని కూరలు, గట్టి తోలుగల పళ్ళుమొదలయినవివాడకూడదు. ప్రతి రెండు గంటలకి ఒకమారు కొద్ది మోతాదులో ఆహారాన్ని తీసుకోవలసి వుంటుంది. ఒకవారం పాలు అన్నం పెట్టకూడదు. 2గం॥ల కొకసారి 5 బొట్టుల పాలు ఇవ్వటం మంచిదని కొందరు నిపుణుల అభిప్రాయం. పాలుఇష్టం లేనివారు కొద్దిగా హార్లిక్స్ కలిపి తాగవచ్చును. ఒకసారి 5 బొట్టుల కన్నా నీరుగాని, పాలుగాని త్రాగకూడదు.

పెప్టిక్ అల్సర్ రోగులకి ఆహారం

ప్రతిరెండు గంటలకి ఒకసారి వీరికి ఒక ఆహారం అందటం త్రాగడమో చెయ్యవలసి ఉంటుంది. ఒకేసారి గుప్పెడు భోజనం చెయ్యటం తప్పుగా నమిలి ఆహారం తినటం ముఖ్యం. స్ట్రాంగ్ కాఫీ—టీ మొదలయినవి త్రాగకూడదు. వేపుడు—పదార్థాల వాడకం మంచిదికాదు. కారం, తీపిగాయలు, అల్కాహాలు, మొదలయిన వాడకూడదు. పొగాకు నమిలే అలవాటుఉంటే దానినివెంటనే మానవలసి ఉంటుంది.

అన్నిరకాలాపచకూరలు తీసుకోవచ్చును. అయితే ప్రతి రెండుగంటల కొకసారి ఆహారాన్ని తీసుకుంటూ ఉండాలి.

నిద్రలేవగానే : పాలు లేక బ్రెడ్‌గా టీ

బ్రేక్‌ఫాస్ట్ కి : కార్న్‌ఫ్లేక్స్—పాలతో కలిపి, పళ్ళు లేక పళ్ళరసం, ఒకగ్రుడ్డు, బ్రెడ్‌గా పాలలో జీ—పంచదార కలిపిత్రాగడం.

ఉదయం 10 గం॥ లు : పాలు, బిస్కెట్ గాని—జీళ్ళ గాని.

మధ్యాహ్నం : 12గం॥ లు: సూప్, మాంసం, చేపముక్కలు—వేయించకుండా, కాయ కూరలు, బ్రెడ్‌గాని అన్నంగాని.

2 గం॥ లు: కస్టర్డ్, పళ్ళుగాని పాలు బిస్కెట్లు.

4 గం॥ లు : బ్రెడ్ + బట్టర్, తేనె, బిస్కట్లు—టీ.

6 గం॥లు : మధ్యాహ్న భోజనం లాగానే

8 గం॥లు : పాలు, బిస్కట్లు.

పాలు శరీరానికి పడనివారికి ఆహారం

ఈ రోగం ఉన్నవారు పాలుగాని పాలతో చేసిన బిస్కెట్లు, బిస్కట్లు, కాంప్లాన్ హార్లిక్స్, బోస్ట్రిక్ మొదలయినవి తీసుకోకూడదు.

కేసిలాస్, సోయాబీన్‌మిల్క్, గాలక్టోమిన్ మొదలయినవి పాలకు మారుగా వాడవలసి ఉంటుంది.

లో-రెసిడ్యూ డయట్

జీర్ణమండల భాగాలలో కుడుపులు—కేన్సర్ మొదలయినవి ఉండటంవలన మార్గం చిన్నదయి నప్పుడు లో - రెసిడ్యూ డయట్ ఇవ్వటంవల్ల ఆ మార్గం గుండా తేలికగా ఆహారం వెళ్ళిపోతుంది.

గంజి, పాలు, కాఫీ—టీ, బ్రెడ్‌లో తెల్లని భాగం, గ్రుడ్లు, ఉడకబెట్టి బాగా మెత్తగా కొట్టఉడిన కాయకూరలు, వెన్న పాలలో మునిగిన బిస్కట్లు మొదలయినవి రోజుకిమూడుసార్లు తీసుకోవచ్చును. మధ్యలో పళ్ళరసం, పాలు త్రాగవచ్చు.

మలబద్ధకం ఉన్నవారికి ఆహారం

ఇటువంటి లక్షణం ఉన్నవారికి ఆహారం ప్రేవులకి వ్యాకోచించే శక్తి కలిగించి తద్వారా కదలికలు ప్రేరేపించే పీచు కలిగిందవసి ఉంటుంది.

ఓట్‌మీల్, బట్టర్, బ్రెడ్‌గా ఉన్నపళ్ళు, ఆకుకూరలు, కివీ, మూత్రపిండాలు, నూనె ఎక్కువగాగల కేకులు వాడటం మంచిది.

ప్రతిసారి భోజనానికి ముందు ఒకగ్లాసు నీళ్ళుత్రాగడం మంచిది, రోజుకికనీసం 2లీటర్ల నీళ్ళు త్రాగడం చాలా అవసరం.

క్రొవ్వు పదార్థాలు తక్కువగా గల ఆహారం

విరేచనాలు ఉన్నవారికి, అజీర్తి గల వారికి ఈ ఆహారం అవసరం అవుతుంది.

వేపుళ్ళు, పందిమాంసం, బిస్కట్లు, వెన్న అన్నిరకాల నూనెలు, కేకులు, హార్లిక్స్, కోకో, ఓవల్టీను, బంగాళ దుంపలు మొదలయినవి వాడకూడదు.

ఉడకబెట్టిన కూరలు, లోఫాట్ ఒకగ్రుడ్డు, స్కిమ్డ్ పాలు, టీ, గాఫీ, కాస్టార్డ్, తాజాపళ్ళు ఉప్పుతక్కువగా, పంచదార, తేనె, మొదలయినవి వాడవచ్చును. పప్పుదినుసులను కూడా కొద్ది మోతాదులోనే వాడవచ్చుతుంటుంది.

ప్రోటీన్లు ఎక్కువగా గల ఆహారం

రోజుకి ఒకలీటరు పాలు ఎక్కువగా మాంసం, చేపలు, గ్రుడ్లు, పప్పుదినుసులు కొంత పిండిపదార్థం కలిగిన ఆహారం ఇంతపాలు తాగవచ్చును. ఆరలీటరు పాలలో 1 1/2 బొట్టు "తేనెవారు" కలపవలసుంటుంది. దీనిని పుడ్డింగ్‌గా వాడవచ్చును.

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

తెలిసినా తెలియక పోయినా నిషేధిం చాల్సిందేనా?

శ్రీ సాల్మన్ రష్‌డీ రాసిన "సాటానిక్ వెర్సెస్" పుస్తకాన్ని నిషేధించడం పట్ల వాదప్రతివాదాలు జరుగుతునే ఉన్నాయి. సెక్యులర్ వ్యవస్థలో ఈ నిషేధం సబబేనా అని కొందరు ప్రశ్నిస్తుంటే మత విశ్వాసాలను కించబరచడం మాత్రం సబబా అని మరికొంత మంది అడుగుతున్నారట.

ఈ గొడవపై శ్రీ షాహి ఇమామ్ బొఖారి అభిప్రాయం కనుక్కుందామని ఒక ఉర్దూ పత్రిక సంపాదకుడు ఆయన వద్దకు వెళ్ళి "సాటానిక్ వెర్సెస్" చదివారా అని అడిగారట."ఆ పుస్తకం చదవలేదు కాని దానిని రాసినాయన నాయన నాకు బాగా తెలుసు. ఆయనకి అంటే అదే ఖుర్షీద్ ఆలంఖాన్‌కి ఇస్లాం అంటే మొదట్నించీ పడదు. ఇక ఆయన కొడుక్కి అదే పనికిరాని ఆ పుస్తకం రాసిన సాల్మన్ ఖుర్షీద్‌కి మాత్రం ఇస్లాం అంటే గౌరవం ఉంటుందా?" అని చెప్పారట.

దీంతో పాపం ఆ ఎడిటర్‌కి కళ్ళు తిరిగి ఉంటాయి కాబోలు! "సాటానిక్ వెర్సెస్" రాసింది శ్రీ సాల్మన్ ఖుర్షీద్ కాదని శ్రీ సాల్మన్ రష్‌డీ అని చెప్పేసి చక్కగా వెళ్ళిపోయారట ఇంకేమి అడక్కుండానే. ఎవరైనా అంతే చేస్తారు! ఎవరు రాసింది తెలుసుకోకుండా, ఏమి రాసింది తెలుసుకోకుండా పుస్తకాన్ని నిషేధించాలని అనడంలో ఔచిత్యం ఏమిటో పెద్దలకే తెలియాలి మరి!

—నేస్తం

అదండీ సంగతి!



లేఖలు

నిర్బంధం?

అయ్యా, పాఠాయిలు, చేడుగనగ నూనె ధరలు రెండునూ సమానమైనవి, ఈ కారణం వంట స్టోరుద్వారా పామాయిలు విక్రయించడక